వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 30 జూలై 2023


## ఘనంగా మొహరం వేడుకలు

**పీలేరు, జూలై 29 ప్రభాతవార్తః**



పట్టణంలో శనివారం ముస్లింలు ఘనంగా మొహరం పండుగను జరుపుకున్నారు. మైనారిటీ నాయకులతో కలిసి ఇరానీ ముస్లింలు ఏర్పాటుచేసిన ఆలం ల వద్ద ఇరానీ ముస్లింతో కలిసి ప్రత్యేకంగా అసూర ప్రార్ధనలు నిర్వహించారు. ఇమామ్‌లు జెండామాను వీధిలోని మకాన్ వద్ద 9 రోజులు పాటు కఠినమైన దీక్షలతో ఉపవాసం ఉంటూ నిత్యం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తారన్నారు. అనంతరం 10వ రోజు మొహరం పండుగను ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఇరానీ ముస్లింలు కర్బలా ధార్మిక యుద్ధంలో అమరుల త్యాగాలను స్మరించుకుని కన్నీటి పర్యంతమవుతూ కత్తులు, బ్లేడ్‌లతో ఎదలను బాదుకుంటూ యాహుసేన్, యాహసన్ అంటూ నినాదాలు చేస్తూ ఆలం ల ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన పలువురిని కంటతడి పెట్టి ంచింది. ఈకార్యక్రమంలో ఇరానీ ముస్లింలు, తదితరులు పాల్గొన్నారు.

## రెండు నిత్యావసర సరుకుల మినీ ఆటోలకు నిప్పు

**పోరుమామిళ్ళ, జూలై 29**

**ప్రభాతవార్త :**



పట్టణంలోని తహసీల్దారు కార్యాలయం ఆవరణంలో ఉన్న ఉచిత నిత్యావసర సరుకులు పంపిణీ చేసే రెండు మినీ ఆటోలు కాలి బూడిదయ్యాయి. ఈ సంఘటన పై పోలీసులు సమగ్ర విచారణ చేపట్టాల్సి ఉంది. షార్ట్ సర్క్యూట్ వలన ప్రమాదం జరిగిందా? లేక గుర్తు తెలియని వ్యక్తులు నిత్యావసర సరుకులు పంపిణీ చేసే ఆటోలకు నిప్పు పెట్టారా? అనేది తెలియాల్సి ఉంది. ఈ సంఘటనపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ప్రజా పంపిణీ వ్యవస్థకు చర్యలు - జేసీ ఫర్మన్ అహ్మద్ ఖాన్

**రాయచోటి, జూలై 29 ప్రభాతవార్త :**

జిల్లాలో సమర్ధవంతమైన, పారదర్శకమైన ప్రజా పంపిణి వ్యవస్థకు చర్యలు తీసుకోవాలని సమంత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ తెలిపారు. మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు అన్నమయ్య జిల్లా కూడా ప్రజా పంపిణి వ్యవస్థ సమర్ధవంతంగాను, పారదర్శకంగాను పంపిణి చేయడానికి నిరంతరం కృషిచేస్తుంది 12 యం.ఎల్. యస్ పాయింట్లు నుండి 1123 రేషన్ షాపులకు సరుకులు చేరుతున్నాయని ఈ విధముగా రేషన్ షాపులకు చేరిన సరుకులను 310 ఎండియు ఆపరేటర్లు ద్వారా వీధి వీధికి తిరిగి- పంపిణి చేస్తున్నారన్నారు. యం.డి.యు వాహనములు సక్రమముగా తమ పరిదిలో పంపిణి చేసేలాగా లాటిట్యూడ్ మరియు లాం గ్ట్యూడ్ నిర్ధారించి రూట్ ప్లాన్ అమలుచేయుట జరుగుతుంది. ఈ ప్రక్రియలో ఏ విధమైన దారి మళ్ళింపు జరగకుండా ఉండుట కోసం, రేషన్ షాపుకు చేరిన సరుకుని గ్రామ రెవిన్యూ అధికారుల చే తనిఖీ చేస్తున్నారన్నారు. తద్వారా ఏవిధమైన దారి మళ్లింపు జరగకుండా స్టాకు యం.డి.యు లకు చేరుతుంది. యం.డి.యు ల పంపిణీ సమయములో కూడా గ్రామ రెవిన్యూ అధికారులు పంపిణీ పర్యవేక్షిస్తున్నారు. తమ కస్టర్లలో పంపిణీ జరిగే సమయములో విధిగా వాలంటీర్స్ కూడా దగ్గరుండి పంపిణీ జరిపిస్తున్నారు. ఎన్ ఫోర్సుమెంట్ డిప్యూటీ తహశిల్దార్లు రోజు వారి తనిఖీలు చేస్తున్నారు. జిల్లాలో జాతీయ ఆహార భద్రత చట్టం మరియు రాష్ట్ర రేషన్ కార్డుల క్రింద నెలకు 7,500 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేయడం జరుగు తున్నది. కిలో బియ్యం పై రాయితీగా దాదాపు రు.39.35 పై చొప్పున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చు చేస్తుంది. జిల్లా అంతట మధ్యస్థ సన్నరకం బియ్యని, సార్టక్స్ చేసి పంపిణీ చేయబడుతుంది. వాటిని పోర్టిఫైడ్ బియ్యంగా మర్చి కార్డుదారులకు అందజేయడం జరుగుతున్నది. అట్టి పోర్టిఫైడ్ బియ్యంలో విటమిన్-బి 12, పోలిక్‌ఎసిడ్ మరియు ఐరన్‌తో జతపరచబడి ఉంటాయి. అందువలన అత్యంత బలవర్ధకంగా ఉంటాయి . ఆగష్టు నెలకు నుండి సదరు సార్టక్స్ చేయబడిన బియ్యమును ఫోర్టిఫైడ్ బియ్యముగా మార్చి ఉచితముగా అందజేస్తున్నాము, బియ్యముకు బదులుగా రాగులు 3 కేజీల వరకు ప్రతి కార్డు దారుడు ఉచితముగా తీసుకొన వచ్చును, పారదర్శకమైన సరఫరాతో పాటు నిరంతర నిఘా కూడా అమలు చేయబ డుతుంది. కార్డుదారులు బలవర్ధకమైన బియ్యంని అమ్ముకోవడం చెయ్యకూడదన్నారు.గత సంవత్సర కాలములో అక్రమాలు చేస్తున్న 06 రేషన్ షాపుల పైన మరియు 32 అక్రమ రవాణా మరియు నిల్వ చేయబడిన పిడిఎస్ బియ్యం తరలింపుల పైన 6ఏ కేసులు నమోదుచేయడం జరిగిందన్నారు.



# మదనపల్లెలో టమోటాకు రికార్డు ధర

## మార్కెట్‌లో కిలో టమోటా రూ.196

## 30కిలోల బాక్స్ రూ.5880

**మదనపల్లె, జులై 29 ప్రభాతవార్త :**

మదనపల్లెలో టమోటా రికార్డు ధర పలుకుతోంది. మార్కెట్‌యార్డులో కిలో టమోటా రూ.196లు అత్యధిక ధర పలికింది. 30కిలోల టమోటా బాక్స్ మొదటిరకం రూ.5880లు ధర పలకింది. టమెటా సీజన్ చివరిదశగా ఉండడం, దిగుబడి బాగా తగ్గడం వల్ల ధరలు అత్యధికంగా పలుకుతున్నాయి. టమోటాకు ఊహించని విధంగా ధరలు రావడం పట్ల వ్యాపారులు సైతం ఆశ్చర్యపోతున్నారు. మార్కెట్‌యార్డు ఏర్పడినప్పటి నుంచి టమోటాకు ఇంత ధర పలకడం ఇదేనంటూ అధికారులు చెబుతున్నారు. బయట ప్రాంతాల్లో టమోటాకు డిమాండ్ ఏర్పడడం వల్ల ధరలు ఊహించని విధంగా పెరిగాయంటూ వ్యాపారస్తులు చెబుతున్నారు. శనివారం పదికిలోల టమోటా బాక్స్ మొదటిరకం రూ.1800నుంచి 1960ల వరకు ధర పలికింది. రెండవ రకం రూ.1400నుంచి1560ల ధర పలికింది. మార్కెట్‌యార్డుకు కేవలం 253మెట్రిక్ టన్నుల టమోటాలు వచ్చాయి. దిగుబడి తగ్గడం, ఇతర రాష్ట్రాల్లో టమోటాకు డిమాండ్ ఏర్పడడంతో గత నెల రోజులుగా ధరలు ఘననీయంగా పెరిగాయి. సామాన్య ప్రజానీకానికి టమోటా అందుబాటులో లేని విధంగా ధరలు పెరిగాయి.



మార్కెట్‌కు వచ్చిన టమోటాలు

హోల్‌సేల్ ధరలు మార్కెట్‌లో కిలో రూ.196లు ఉంటే బయట ప్రాంతాల్లో కిలో రూ.220ల వరకు ధరలు పలుకుతున్నాయి. టమోటాలను కొనుగోలు చేయాలంటేనే వినియోగదారులు బొబెలెత్తుతున్నారు. టమోటాకు బంగారు ధరలు పలుకుతుండడంతో సాగు చేసిన టమోటా రైతులు ఆనందోత్స వాల్లో ఉంటున్నారు. ఈ ధరలు ఇంకా ఎన్నాళ్ళు ఉంటాయంటూ పలువురు చర్చించుకోవడం జరుగుతోంది. రాష్ట్రంలోనే టమోటా వ్యాపార లావాదేవీలకు మార్కెట్‌యార్డు పేరు పొందింది. ఏది ఏమైనా టమోటా ధరలు ఆకాశానంటుతుండడంతో టమోటాను బంగారు వస్తువులా చూసుకొంటున్నారు.

## కోదండరామున్ని దర్శించుకున్న హైకోర్టు జడ్జి గోపాలకృష్ణారావు



**ఒంటిమిట్ట, జులై29, ప్రభాతవార్త:**

స్థానిక కోదండరామాలయాన్ని శనివారం ఉదయం రాష్ట్ర హైకోర్టు జడ్జి గోపాలకృష్ణారావు సందర్శించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు వీణ రాఘవాచార్యులు, పవన్‌కుమార్‌లు స్వాగతం పలికి ఆలయ మర్యాదలు చేశారు. ఈసందర్భంగా హైకోర్టు జడ్జి కోదండరామున్ని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ చరిత్ర గురించి అర్చకులు వీణారాఘవాచార్యులు వివరించారు. ఆలయంలో శిల్ప సంపద అద్భుతంగా వుందని కోనియాడారు. ఆనంతరం తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలోజిల్లా జడ్జి గీత,రాజంపేట సబ్‌జడ్జి కేశవ,సిదవటం జడ్జి శ్రీనివాసకళ్యాణ, సిఐ పురుషోత్తంరాజు, యస్ఐ మదుసూదన్‌రావు, న్యాయవాది రామదాసు, ఆలయ డిప్యూటీ ఈఓ నటేష్ బాబు, ఆలయ సిబ్బంది, ఆధికారులు పాల్గోన్నారు.

## అంగరంగ వైభవంగా గంధపుపీరు బాసికం మెరవని



**చిన్నమండెం, జులై 29ప్రభాతవార్త:**

చిన్నమండెం మండల కేంద్రంలో హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకగా జరిగే మొహరం ఉత్స వాలలో భాగంగా శుక్రవారం రాత్రి గందపు పీరు బాసికం మెరవని వేలాది మంది జనసమూహం మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ఉత్స వాలకు కడప దర్గా గరువు హాజరై బాసికం ఇస్తున్న ఏజాస్ అలీఖాన్ ఇంటిలో చదివింపులు చేసి వారి ఇంటి నుండి బాసికం మెరవని ప్రారంభించారు. మకాన్‌లో గంధపు పీరుకు హారం ఇచ్చి మొక్కుకొన్నారు. బాసికం మెరవణిలో హిందూ, ముస్లిం, సోదరులు, యువకులు పెద్ద ఎత్తున బాణసంచాలు, పంజాబీ, బళ్లారి దప్పువాయిద్యాలతో పురవీధులలో మెరవణిగా వెళ్లి తెల్లవారుజామున గంధపు నీరుకు బాసికం అలంకరించి మొక్కుకొన్నారు. శనివారం సాయంత్రం చిన్నపీర్లను జల్లికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో వివిధ వేషదారణలతో యువకులు సందడి చేశారు. బ్యాండు వాయిద్యాల మధ్య సంతబజారు వరకు ఈ మెరవని జరిగింది. ఈ ఉత్స వాలకు వివిధ ప్రాంతాల నుండి వేలాది మంది పాల్గొని చిన్నమండెం జనసముద్రంగా మారింది. పోలీసులు పెద్దఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మూడు అక్రమ ఇసుక ట్రాక్టర్లు సీజ్- ముగ్గురు అరెస్టు

### రెండు లీటర్లు నాటుసారా స్వాధీనం- ఒకరు అరెస్టు కేసు నమోదు



ఇసుక ట్రాక్టర్లు అనుమతి లేకుండా తరలిస్తున్న వాహనాలు సీజ్‌చేసిన దశ్యం, నాటుసారాతో పాటు మహిళను అరెస్టు చూపుతున్న దశ్యం

**పీలేరు, జూలై 29 ప్రభాతవార్తః**

అధికారులకు రాబడిన సమాచారం మేరకు పీలేరు మండలంలోని కడప మార్గంలో గల పొంతలచెరువు క్రాస్ వద్ద దాడులు చేయగా కలికిరి మండలం పల్లవోలు గ్రామంకుచెందిన మూడు ట్రాక్టర్లు ఎలాంటి బిల్లులు, అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను కలికిరి మండలం చీకటిపల్లె నుంచి పీలేరుకు తరలిస్తుండగా సుమారు 12 టన్నుల ఇసుకతో సహా మూడు ట్రాక్టర్లు సీజ్ చేసి ముగ్గురిని అరెస్టుచేసి ఒక్కో ట్రాక్టరుకు రూ.10వేలు చొప్పున 30వేలు అపరాద రుసుం వేయడం జరిగిందన్నారు. పీలేరు మండలం పీలేరు నుంచి మదనపల్లెకి పోవు మార్గంలో గల జంగం పల్లె గ్రామంలో దాడులు చేయగా భాగ్యమ్మ వద్ద రెండు లీటర్ల సారా కలిగి ఉండగా అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఈదాడులలో పీలేరు ఎస్ఈబీ సీఐ గురుప్రసాద్, ఎస్సై లక్ష్మీనరసయ్య, సిబ్బంది హెఛ్‌సీ యోగానంద, సుధాకర్, బాలకష్ణ, గంగా మహేశ్వరిలు పాల్గొన్నారు.

## రెండు కార్లు ఢీ - ఒకరు మృతి



తీవ్రంగా గాయపడిన గోపాల్, మునికుమార్ వర్మ, నుజ్జునుజ్జయిన కార్లు.

**బ్రహ్మంగారిమఠం, జూలై 29 ప్రభాతవార్త :**

బ్రహ్మంగారిమఠం మండలంలోని తోట్లపల్లె గ్రామం వద్ద రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొనడంతో నలుగురికి తీవ్ర గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. గ్రామస్తుల వివరాల మేరకు కడప నుండి బ్రహ్మంగారిమఠం వైపు వెళ్తున్న టయోటా ఇతియోస్ కారు, బ్రహ్మంగారిమఠం నుండి మైదుకూరు వైపు వెళ్తున్న కియో కారు మలుపు మరియు ఎత్తు ఉండడంతో అదుపుతప్పి ఎదురెదురుగా కార్లు ఢీకొనడంతో డ్రైవర్ గోపాల్ (40) తీవ్ర గాయాలతో ఆసుపత్రికి తరలించగా మార్గ మధ్యంలో మృతిచెందాడని, గోపాల్ కడప దగ్గర ఉన్న ఊటుకూరు గ్రామ వాసి కాగా మునికుమార్ వర్మ రెండు కాళ్లు విరగడంతో మెరుగైన వైద్యం నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు. మరి కొందరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ప్రమాదంలో రెండు కార్లు నుజ్జునుజ్జయ్యాయి. సమాచారం తెలిసిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ విద్యా సాగర్ కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

## పర్యావరణాన్ని కాపాడి వన్యప్రాణులను రక్షిద్దాం

**పులివెందుల రూరల్, జూలై 29, ప్రభాతవార్త**



పర్యావరణాన్ని కాపాడుకుని వన్య ప్రాణులను లో రక్షించే బాధ్యత అందరిపై ఉందని మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ అన్నారు. గ్లోబల్ టైగర్స్‌డే దినోత్సవం సందర్భంగా శనివారం పులివెందు లలోని రాణితోపులో ముద్దనూరు రేంజ్ అటవీ శాఖ అధికారి అశోక్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్ర మానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. వన్యప్రాణుల సంరక్షణ ఎంతో అవసరం ఉం దన్నారు. అవి అంతరించిపోకుండా చూడాల్సి న బాధ్యత అం దరిపై ఉందన్నారు. ఎఫ్‌బీవో గోపాలక్రిష్ణ, రజనికుమార్ లు విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల రక్షణ, తదితర వాటిపై అవగాహన కల్పించారు. అనంతరం మొక్కలు నాటి వాటికి నీరు పోశారు. కార్యక్రమంలో ఎఫ్‌బీవో మహబూబ్‌బాషా, మున్సిపల్ కౌన్సిలరు పార్నపల్లె కిషోర్, కోఆప్షన్ చంద్రమౌళి, వైఎస్ ఆర్‌సీపీ నాయకులు ప్రశాంత్, డేనియల్‌బాబు, రాజా, ఫారె స్టు సిబ్బంది ఇక్బాల్, సుబ్బయ్య, రమేష్‌నాయక్, వనసం రక్షణ సమితి ఛైర్మన్ క్రిష్ణనాయక్, వైస్‌ఛైర్మన్ కాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

**వేంపల్లెలో :** వేంపల్లె అటవీశాఖ అధికారుల ఆధ్వర్యంలో వేంపల్లెలోని శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం వేంపల్లె అటవీ రేంజి అధికారి బాలసుబ్రహ్మణ్యం సూచనల మేకు డిప్యూటి రేంజి అధికారి గుర్రప్ప, పెద్దపులుల సంరక్షణ, వాటి ఆవశ్యకతపై విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులులను సంరక్షించడం వలన అడవులను కాపాడుకోవచ్చు న్నారు. పాంథేరా జాతికి చెందిన పెద్దపులిని మనదేశం జాతీయ జంతువుగా ఎంచుకుందని వివరించారు. పెద్దపులులు ఉన్న ప్రాంతంలో అడవి అన్నిరకాలుగా జీవ వైవిధ్యంతో పచ్చగా ఉంటుందని, పెద్దపులులతో కళకళలాడే అడవులు వాతావరణ మార్పులను నివారించి, సకాలంలో వర్షాలు కురిపిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి, బీట్ ఆఫీసర్లు నామే రసూల్, మధు, శివమోహన్‌రెడ్డి, సుబ్బరాయుడు, శ్రీను, రెడ్డికుమారి, సుమలత, బేబి, శ్రీనాథ్‌రెడ్డి, వంశీక్రిష్ణ, తదితరులు

## రోడ్డు ప్రమాదంలో ఇరువురు పూజరులు దుర్మరణం



**తంబళ్లపల్లె, జులై 29, ప్రభాతవార్త:**

ఆ ఇరువురు రెండు ప్రధాన ఆలయాల్లో పూజారులు. అదే విధంగా వారు బావా, బావమరుదులు. తమ సొంత ఊర్లకు వెళ్లి తిరిగి వస్తూ రోడ్డు ప్రమాదంలో తిరిగిరాని లోకాలకు వెళ్లిన విషాదకర సంఘటన ఆత్మకూరులో జరిగి ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లె ప్రసన్న వెంకటేశ్వర ఆలయం (తిరుపతి తిరుమల దేవస్థానం)లో 2017లో కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం పులికొండకు చెందిన రాఘవేంద్ర కాంట్రాక్టు పద్ధతిలో పూజారిగా స్థిరపడ్డాడు. అదే విధంగా తన బావమరిది అనిల్‌ది అనంతపురం జిల్లాగుత్తి సమీపంలోని గార్లదిన్నె నివాసి. ఈయన కురబలకోట మండలం తెట్టు వేణుగోపాల స్వామి ఆలయంలో గత ఏడాది క్రితం అర్చకునిగా నియమితుడయ్యాడు. ఈ బావాబావమరుదులు ఇద్దరిలో రాఘవేంద్రకు వివాహై ఇరువురు సంతానం. అదే విధంగా అనిల్‌కు సైతం ఏడాది క్రితమే వివాహైంది. వీరిరువురు మదనపల్లికి సమీపంలోని అంగళ్లలో కాపురముంటూ తమ ఆలయాల్లో అర్చకత్వాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో గత రెండు రోజుల క్రితం రాఘవేంద్ర అత్తగారిల్లు మరియు బావమరిది అనిల్ సొంత ఇంటికి ఇరువురు కలిసి వెళ్లారు. అక్కడ పనులు ముగించుకొని శుక్రవారం సాయంత్రం ఆత్మకూరు పోలీసుస్టేషన్‌లో తమ బంధువును పరామర్శించడానికి ద్విచక్ర వాహనంలో వెళ్తూ తిరుగు ప్రయాణంలో ఓ ఐచర్ వాహనం రాఘవేంద్ర, అనిల్ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో వారిరువురు అక్కడికక్కడే మృతి చెందారు. బావ బావమరుదులు మృత్యువార్త విని వారి కుటుంబాలు తల్లడిల్లిపోయాయి. రాఘవేంద్రకు భార్య అనిత, ఇరువురు చిన్నారులు పవన్‌కృష్ణ(6), చిన్మయి(4) ఉండగా అనిల్‌కు భార్య రాధకు ఏడాది క్రితమే వివాహై సంతానం లేదు. రాఘవేంద్ర మృతి చెందిన విషయం తెలిసి కోసువారిపల్లె గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి. రాఘవేంద్ర మృతికి కోసువారిపల్లె ఆలయ సిబ్బంది, ప్రజలు విచారవదనంతో సంతాపం ప్రకటించారు.

## లారీని ఢీకొన్న బైకు - యువకుడు మృతి

**చిట్వేలి, జులై 29 ప్రభాతవార్త**



ప్రమాదంలో మృతిచెందిన మురళీకృష్ణ

రహదారి ప్రమాదంలో చిట్వేలి కొత్తపల్లెకు చెందిన మురళీకృష్ణ(27) శుక్రవారం రాత్రి మరణించాడు. చిట్వేలి నుంచి కొత్తపల్లెకు ద్విచక్ర వాహనంలో వెళుతుండగా గట్టుమీదపల్లె పాలకేంద్రం వద్ద ఆగి బొప్పాయ కాయలను లోడు చేసుకుంటున్న లారీని ఢీకొని యువకుడు మృతి చెందాడని ఎస్ఐ సుభాష్‌చంద్రబోస్ పేర్కొన్నారు. కేసు నమోదు చేసి శవపరీక్ష కోసం మృతదేహాన్ని తరలించామన్నారు. కాగా రాత్రివేళల్లో ప్రధాన రహదారిలో వాహనాన్ని నిలిపి అడ్డగోలుగా కాయలను నింపుతూ ఎలాంటి సిగ్నల్స్ లేకుండా లారీ ఆగి ఉండడంతోనే ఈ ప్రమాదం చోటు చేసుకుందని బాధితుల కుటుంబ సభ్యుల నుంచి, మండలవ్యాప్తంగా పలు విమర్శలు వినపడుతున్నాయి.

## రవాణా వాహన యజమానులు పన్నులు చెల్లించాలి

### ఉపరవాణా కమీషనర్ మీరా ప్రసాద్

**కడప, జూలై 29 ప్రభాతవార్త :**

ప్రతి రవాణా వాహన యజమాని మూడు నెలల కు ఒకసారి. వారి వాహనములకు సంబంధించి త్రైమా సిక పన్నులు ఖచ్చితంగా చెల్లించాలని.. ఉప రవాణా కమిషనర్ ఈ. మీరా ప్రసాద్ శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రవాణా శాఖ కు పన్నులు చెల్లించకుండా తిరిగే వాహనముల తనిఖీ నిర్వహించి పట్టుబడిన వాహనాలకు జరిమానా విధిం చడం జరుగుతుందని. కావున వాహన యజమానులు ఈ విషయాన్ని గుర్తుంచుకొని సకాలంలో పన్నులు చెల్లించవలెనని ఆయన సూచించారు. పన్నులు, జరి మానావసూళ్లకు సంబందించిన వివరాలను ఆయన తెలియజేసారు.

**పన్నులు చెల్లించని వాహనాలు**

జిల్లాలో 7263 రవాణా వాహనాలు త్రైమాసిక పన్నులు బకాయి పడ్డట్టుగా గుర్తించడం జరిగింది. వాహన యజమానులు ఈ బకాయిలు వెంటనే చెల్లిం చవలసిందిగా ఉప రవాణా కమిషనర్ మీరా ప్రసాద్ కోరుచున్నారు. పన్నులు చెల్లించకుండా తిరుగుతున్న వాహనాలపై కేసులు నమోదు చేసి జప్తు చేయుటకు ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ తనిఖీలలో పట్టుబడ్డ పన్నులు చెల్లించని వాహనాలకు చెల్లించవలసిన పన్నులతో పాటుగా 200 శాతం జరిమానా విధించబడుతుంది. కావున వాహన యజమానులు స్వచ్ఛందంగా పన్నులు చెల్లించవలసిం దిగా కోరుచున్నాము. ఒకవేళ వాహనాలు స్క్రాప్ కి వేసిన ప్రస్తుత క్వార్టర్ వరకు బకాయిలు చెల్లించి వాహన రిజిస్ట్రేషన్ రద్దుకు దరఖాస్తు చేయవలసిందిగా కోరుచున్నాము.



**స్కూల్ బస్సులు**

జిల్లాలో ఉన్నటువంటి 944 విద్యాసంస్థల బస్సు లకు గాను ఇప్పటివరకు 855 బస్సులకు ఫిట్నెస్ సర్టిఫి కెట్లు జారీ చేయడం జరిగింది. ఇంకా 89 బస్సులు ఫిట్నెస్ నవీకరణ చేసుకోవలసి ఉన్నది. ఒకవేళ ఈ బస్సులు సంబంధిత విద్యాసంస్థల వద్ద లేనట్లయితే ఇప్పటివరకు ఈ బస్సులు పై ఉన్నటువంటి బకాయి లను చెల్లించి రిజిస్ట్రేషన్ రద్దు కోసం సంబంధిత విద్యాసంస్థలవారు దరఖాస్తు చేయవలసిందిగా కోరుచున్నాము.

**చట్ట ఉల్లంఘన కేసులు**

మోటార్ వాహన చట్టాలు ఉల్లంఘించిన వాహన యజమానులపై డిపార్ట్మెంట్ కేసులు నమోదు చేస్తూ ఉంటుంది. వాటిలో రాజీ రుసుము చెల్లించిన కేసుల ను రద్దు చేయబడును. అయితే గత సంవత్సర కాలం గా నమోదు చేసిన కేసులలో ఇంకా 13689 వాహన యజమానులు వారి వారి కేసులకు సంబంధించిన రాజీ రుసుము ఇంకనూ చెల్లించి ఉండలేదు. కావున కేసులు పెండింగ్ ఉన్న వాహన యజమానులు సత్వ రమే రాజీ రుసుము చెల్లించి కేసులు రద్దు పరచు కోగలరు, లేనియెడల వారి వాహనములను జప్తు చేసి వాహన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## లారీ ఢీకొని వ్యక్తి దుర్మరణం

**మైదుకూరు, జూలై 29 ప్రభాతవార్త :**



మైదుకూరు - నెల్లూరు జాతి రహదారిలోని జీవి సత్రం సమీపాన శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందారు. మైదుకూరు మండలం లక్ష్మినారాయణ పురంకు చెందిన భూమిరెడ్డి రఘురామిరెడ్డి (63)గా పోలీసులు గుర్తించా రు. బైక్ మీద మైదుకూరు నుంచి ఇంటికి వెళుతున్న రఘురామిరెడ్డిని లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపా రు. రఘురామిరెడ్డికి ఇద్దరు కుమా రులు ఒక కూతురు ఉన్నారు.

## సీఎం జిల్లాలో ఒక్క నీటి ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదు

### చదిపిరాళ్ల భూపేష్

**జమ్మలమడుగు, జులై 29, ప్రభాతవార్త:**



ముఖ్యమంత్రి జిల్లా వాసి అయి ఉండి కూడా రాయలసీమలో ఒక్క నీటి ప్రాజెక్టు కూడా పూర్తి చేయాలని జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి ధ్వజమెత్తారు. శనివారం జమ్మలమడుగు తెదేపా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్ఆర్‌బీసీ కాలువ పనులు పూర్తి చేయకపోవడం బాధాకరమన్నారు. 2014 నుంచి 2019 వరకు సాగు నీటి ప్రాజెక్టుల మీద తెదేపా ప్రభుత్వం రూ.22,165 కోట్లు ఖర్చు చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక రూ.2011 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. రాజోలి ప్రాజెక్టు పూర్తి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత రాజోలి ప్రాజెక్టు గురించి పట్టించుకోకఎపోవడం బాధాకరమన్నారు. రాయలసీమ మీద, నీటి ప్రాజెక్టుల మీద చిత్తశుద్ధి ఉన్నది ఒక్క తెదేపాకు మాత్రమే అన్నారు. సీఎంగా చంద్రబాబునాయుడును చేసుకోవాలని అప్పుడే రాయలసీమ ప్రాజెక్టు పనులు పూర్తవుతాయన్నారు. రాయలసీమను విస్మరించిన రాయలసీమ ద్రోహులవుతారన్నారు. రాష్ట్ర చరిత్రలో ఏ సీఎం రాయలసీమకు చేయనంత ద్రోహం, అన్యాయం జగన్‌మోహన్‌రెడ్డి చేశారన్నారు. రాయలసీమలో సిరులు పండాలంటే మళ్లీ చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణాంరెడ్డి, భూసిరెడ్డి రాజారెడ్డి, భాస్కర్, దస్తగిరి, మల్లారెడ్డి, సుబ్బరాజు, సురేంద్రనాథ్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, నాగరాజు, చంద్రమోహన్, రామేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరులో ఐక్యమత్యంతో టిడిపి జెండా ఎగరవేస్తాం

## మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు, జూలై 27 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఏ నాయకుడికి కేటాయించినా ఐకమత్యంతో టిడిపి అభ్యర్థిని గెలిపించి జెండా ఎగరవేస్తామని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి పేర్కొన్నారు శనివారం రాష్ట్ర టిడిపి నాయకులు సీఎం సురేష్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ లో రెండవ మొబైల్ అన్న క్యాంటీన్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత టిడిపి చంద్రబాబు పాలనలో పేదల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో ఐదు రూపాయలకే భోజన వసతి కల్పించారన్నారు. ఏ రాష్ట్రంలోనైనా గత ప్రభుత్వాల సంక్షేమ పథకాలను కొత్త ప్రభుత్వాలు కొనసాగిస్తాయన్నారు. కానీ ఏపీలో అధికారం చేపట్టిన జగన్ అన్న క్యాంటీన్లను రద్దు చేస్తూ పేదల కడుపు కొట్టాడని విమర్శించారు. అంతేకాకుండా కాకుండా రాష్ట్రంలో అనేక సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయలేక రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు తీరని అన్యాయం చేస్తుందన్నారు. చంద్రబాబు స్ఫూర్తితో స్థానిక నాయకులు సీఎం సురేష్ నాయుడు ఈనెల 5న శాసనమండలి నేత యనమల రామకృష్ణుడిచేత ప్రారంభించారని నేటి వరకు నిర్విరామంగా కొనసాగించడం అభినందనీయమన్నారు. సీఎం సురేష్ నాయుడు మాట్లాడుతూ అన్న క్యాంటీన్ అపురూపంగా ఆదరిస్తున్న ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి పేదవాడి ఆకలి తీర్చాలన్న టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు స్ఫూర్తితోనే ఈ సేవా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఆగస్టు 3న జిల్లాలో చంద్రబాబు నాయుడు సాగునీటి ప్రాజెక్టులను పరిశీలించేందుకు గండికోటకు విచ్చేస్తున్నారని తెలిపారు అధినాయకుడి పర్యటనలు జిల్లాలోని టిడిపి శ్రేణులంతా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బిసి ప్రజా చైతన్య సమాఖ్య అధ్యక్షులు బుర్ర రామాంజనేయులు మాట్లాడుతూ ప్రతిరోజు 3000 మందికి భోజన సదుపాయం కల్పిస్తున్న రాష్ట్ర టిడిపి నాయకులు సీఎం సురేష్ నాయుడు అభినందనీయుడన్నారు. పొద్దుటూరు నియోజకవర్గంలో 2024 ఎన్నికలలో టిడిపి జెండా ఎగరవేసేందుకు నాయకులంతా కలిసికట్టుగా కృషి చేయాలని ప్రొద్దుటూరు బిసి చైతన్య సమాఖ్య అండగా నిలుస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే గడప గడప కార్యక్రమం



మైదుకూరు,జూలై 29

ప్రభాతవార్త :

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం మైదుకూరు మునిపాలిటీ పరిధిలోని 22వ వార్డు వెంకటసుబ్బయ్య కాలనీలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఆయన తనయుడు వైస్సార్సీపీ సమన్వయ కర్త శెట్టిపల్లి నాగిరెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గడప గడప తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. రోడ్లు, విద్యుత్, డ్రైనేజి సమస్యలు లేవనెత్తిన ప్రజలకు వెంటనే చేపిస్తామని హామీఇచ్చారు. ఓట్ల కోసం రాలేదని ప్రజల సమస్యలు తెలుసుకొనేందుకే వచ్చానన్నారు.ఈ కార్యక్రమంలో మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర. మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి. వైస్ ప్రెసిడెంట్ ఊటుకూరు రఘురామిరెడ్డి,సింగిల్ విండో ప్రెసిడెంట్ మూలే సుధాకర్ రెడ్డి. మైదుకూరు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు పల్లె పోతుల కిరణ్మయి, షరీఫ్, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీ మౌలిక వతులు ఎక్కడ

## రాజంపేట జనసేన యువ నాయకులు అతికార దినేష్



సిద్దవటం, జులై 29, ప్రభాతవార్త:

మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలోని జగనన్న కాలనీని రాష్ట్ర జనసేన పార్టీ ఆదేశాల మేరకు జనసేన పార్టీ నాయకులు శనివారం జగనన్న కాలనీ వద్దకు వెళ్లి మౌలిక వసతుల గురించి లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాజంపేట జనసేన పార్టీ యువ నాయకులు అతికారి దినేష్ మాట్లాడుతూ జగనన్న కాలనీలో వర్షపు నీరు చేరి కాలనీకి వెళ్లే రహదారి ఒక చెరువు కుంటలా ఉందని మండిపడ్డారు. కాలనీలోకి వెళ్లాలంటే దుర్వాసన వస్తోందని ఇక్కడ ఉన్న కాలనీ వాసులకు విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని, జగనన్న కాలనీలో రోడ్లు లేవని, విద్యుత్తు సరఫరా కూడా నామ మాత్రంగా ఉందని, ఎక్కడ చూసినా పెద్ద పెద్ద గుండ్లు, చుట్టుపక్కల గుంతల్లో మరియు రహదారిలో నీరు నిల్వ ఉన్నాయని మాదవరం నుంచి జగనన్న కాలనీకి రావాలంటే రైల్వే బ్రిడ్జీ కింద కొద్దిపాటి వర్షానికి నీరు చేరి కుంటలా మారిందని కొన్ని గృహాలు కూడా కట్టుకోలేని పరిస్థితి నెలకొందని సక్రమంగా గృహాలకు బిల్లులు రావడం లేదని రోడ్లు సరిగా లేవని జగనన్న కాలనీలో ఖాళీగా ఉన్న కొన్ని ప్లాట్లను పేదలకు ఇవ్వకుండా అధికార పార్టీ నాయకులు పంచుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి నాలుగు సంవత్సరాలైనా రాజంపేట నియోజకవర్గంలో జగనన్న కాలనీలను పర్యటిస్తే జగనన్న కాలనీవాసుల సమస్యలు తెలుస్తాయన్నారు. మట్టి మాఫియా, ఇసుక మాఫియా భూ కబ్జాలతో ఎమ్మెల్యే వర్గీయులు రెచ్చిపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దవటం సర్పంచ్ ప్రతినిధి ఓబులయ్య, లీగల్ అడ్వైజర్ కరుణాకర్, సిద్దవటం మండల అధ్యక్షులు రాజేష్, ఎం.నాగరాజా, మౌలాలి, బాబి, తదితర జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారులు హాస్టల్ నిద్ర కార్యక్రమం నిర్వహించాలి

కడప ఎడ్యుకేషన్, జులై 29, ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం ఆలోచించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం తీవ్రతరం చేస్తామని అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏఐఎస్‌బీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 4033 హాస్టళ్లు ఉండగా అందులో దాదాపు 5లక్షలకు పైగా విద్యార్థులు ఉండగా వారికి హాస్టళ్లలో కనీస మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా వసతి గృహాలు జైళ్ల కన్నా అధ్వాన్న స్థితిలో తయారయ్యాయని వారు ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్న సగానికి పైగా హాస్టళ్లకు వవార్డెన్లు, సిబ్బంది లేక ఇన్‌ఛార్జి వార్డులో నియమించడం వల్ల విద్యార్థులకు పౌష్టికాహారం అందక అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆరోపించారు. గతంలో అధికారులు హాస్టళ్లలో నిద్ర కార్యక్రమం చేసే వారని ఇప్పుడు కూడా నిద్ర కార్యక్రమం చేస్తే హాస్టల విద్యార్థుల సమస్యలు తెలుస్తాయని వారు వివరించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ మెస్ ఛార్జీలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా కార్యదర్శి ఓబయ్య, వినోద్, హరి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు ప్రాముఖ్యత



కడప కార్పొరేషన్, జులై 29,

ప్రభాతవార్త:

జిల్లాలోని క్రీడాకారులను గుర్తించి వారిని ప్రోత్సహిస్తామని హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు చిన్నపరెడ్డి తెలిపారు. శనివారం కడప పాత కలెక్టరేట్ ఇన్ టాక్ భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నపరెడ్డి మాట్లాడుతూ ఆటగాళ్లకు క్రీడా పరికరాలు, భోజన సదుపాయాలు తన వంతు సహాయంగా కల్పిస్తున్నట్లు చెప్పారు. సీనియర్ ప్లేయర్ శివప్రసాద్, చీఫ్ అడ్వైజర్ రేణుకాబిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు తిరుపాల్‌రెడ్డి, పీడీ రాజశేఖర్, అసోసియేషన్ ప్రెసిడెంట్ శివశంకర్‌రెడ్డిలు మాట్లాడుతూ హ్యాండ్‌బాల్ సీనియర్ పీఈటీల సేవలను సద్వినియోగం చేసుకుంటామని తెలిపారు. ఆటల నిర్వహణకు కావాల్సిన ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. పాఠశాలలో బాలిక క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్లేయర్లు పవన్‌కుమార్, బసిరెడ్డి, కోచ్ మునాఫ్, ఇన్‌టాక్ కోకన్వీనర్ కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న విదేశి విద్యాదీవెన పథకంలో అర్హులకు అన్యాయం

## టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు శివకుమార్



రాజంపేట అర్బన్ , జులై 29 ప్రభాతవార్త

జగనన్న విదేశీ విద్యాదీవెన పథకం కింద అర్హులకు అన్యాయం జరిగిందని వైకాపాకు చెందినవారికే లబ్ది చేకూరిందే తప్ప మిగతావారికి మొండిచేయి మిగిలిందని టిఎన్ఎస్ఎఫ్ రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు పోలి శివకుమార్ ధ్వజమెత్తారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం కింద ఎస్సి, ఎస్టిలకు చెందిన 5 మందికి మాత్రమే లబ్ది చేకూరిందని విచారం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఎస్సి, ఎస్టిల పట్ల ఎంత ప్రేమ ఉందో దీన్నిబట్టి చూస్తే అర్థమవుతుందన్నారు. విదేశాల్లో చదువుకునేందుకు ఆసక్తి చూపే విద్యార్థుల ఆశలపై జగన్ ప్రభుత్వం నీళ్లు చల్లిందన్నారు. ఈ పథకం కింద నిబంధనలు కఠినతరం చేసి ఆదిలోనే పథకానికి పాతర వేశారని విమర్శించారు. చంద్రబాబు హయాంలో జరిగిన సహాయంతో పోల్చితే జగన్ హయాంలో నామమాత్రమేనని పేర్కొన్నారు. వీలైనంత ఎక్కువమందికి విదేశి విద్యను అందించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఇకనైనా వైకాపా నేతలు వాస్తవాలు తెలుసుకొని తమ అధినేత దృష్టికి తీసుకుపోయి పథకం కింద ఎక్కువ మందికి లబ్ది చేకూరేలా చేసి ఆ తర్వాత ప్రతిపక్షంపై మాట్లాడాలని హితవు పలికారు.

# ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన సాధన విద్యార్థులు



ప్రొద్దుటూరు,జూలై 27

ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు పట్టణం దొరసాని పల్లెలోని సాధన గవర్నమెంట్ జాబ్స్ అకాడమీ లో శిక్షణ పొందిన ఇద్దరు విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినట్లు డైరెక్టర్ ఉషా వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా పట్టణంలో ప్రభుత్వ ఉద్యోగుల సాధనకై కృషి చేస్తున్నామని ఎంతో మందికి ప్రభుత్వం ఉద్యోగాలు సాధించామని తెలిపారు అలాగే హైదరాబాదులో సంస్థను స్థాపించి సుమారు 8వేల మందికి ఉద్యోగాలు వచ్చేలా శిక్షణను ఇచ్చామన్నారు. అందులో భాగంగా ప్రొద్దుటూరు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా ప్రొద్దుటూరులో సాధన గవర్నమెంట్ జాబ్స్ అకాడమీ స్థాపించినట్లు పేర్కొన్నారు స్థాపించిన రెండు సంవత్సరాలకే ఆరుగురు ప్రభుత్వ ఉద్యోగాలు పొందారన్నారు అందులో భాగంగా చంద్రకళ అనే అమ్మాయి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం అభినందనీయమన్నారు ప్రేమ్ దీప్ అనే విద్యార్థి ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ గా ఉద్యోగం సాధించడం గర్వకారణం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించిన విద్యార్థులు చంద్రకళ, ప్రేమ్ దీప్ మాట్లాడుతూ సాధన గవర్నమెంట్ జాబ్స్ అకాడమీలో శిక్షణ పొందితే ప్రభుత్వ ఉద్యోగం సాధించడం సులభతరం అన్నారు. ఎందుకంటే సంస్థ చైర్మన్ బుక్క సముద్రం వెంకటేశ్వర రెడ్డి పర్యవేక్షణలో ప్రత్యేక శ్రద్ధ నిత్యం శిక్షణ ఇవ్వడం వల్లే సాధ్యమవుతుందని తెలిపారు ప్రతిరోజు పోటీ పరీక్షలకు సంబంధించిన మెటీరియల్‌తో ప్రాక్టీస్ చేయడం తిరిగి అధ్యాపకులు పరిశీలించడం లాంటి వాటి వల్లే పోటీ పరీక్షలలో వేగం అందుకోవడానికి అవకాశం వచ్చింది అన్నారు. పోటీ పరీక్షల్లో ప్రశ్నాపత్రాలను ఎంత వేగంగా పూర్తి చేయగలిగితేనే ప్రభుత్వ ఉద్యోగం తథ్యమన్నారు.

# పులుల అంతర్జాతీయ దినోత్సవ ర్యాలీ

## డిఆర్వో శ్యాంసుకుమార్



మైదుకూరు,జూలై 29 ప్రభాతవార్త :

అంతర్జాతీయ పులుల దినోత్సవ ర్యాలీ శనివారం మైదుకూరులో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రొద్దుటూరు సబ్ -డి.ఫ్.ఓ దివాకర్,ఓనిపెంట ఫ్. ఆర్.ఓ ప్రణీత్ రావు,ఓనిపెంట సెక్షన్ డి.ఆర్.ఓ పి.ఏ శ్యాంసుందర్ మరియు ఓనిపెంట రేంజ్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం శ్యాంసుందర్ మాట్లాడుతూ జూలై 29 న అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ రోజు యొక్క ముఖ్య ఉద్దేశ్యం అడవి పులుల జనాభాలో విపరీతమైన క్షీణతపై దృష్టిని తీసుకురావడం, ఇది వాటిని అంతరించిపోయే అంచుకు నెట్టివేసిందన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, పులుల సంరక్షణలో కీలకమైన ప్రయత్నాల గురించి అవగాహన కల్పించడం ముఖ్య లక్ష్యం అన్నారు. అంతర్జాతీయ పులుల దినోత్సవం యొక్క ప్రపంచ వేడుక ప్రపంచంలోని అన్ని మూలల నుండి ప్రజలు ఒకచోట చేరి పులుల దుస్థితి గురించి అవగాహన కల్పించడానికి అనుమతిస్తుందన్నారు. పులులు మరియు వాటి సహజ ఆవాసాలను సంరక్షించడానికి అంకితమైన సమగ్ర అంతర్జాతీయ వ్యవస్థను ఏర్పాటు చేయడం అంతిమ లక్ష్యం అన్నారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.



ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న బిసి నేత చల్లా రాజగోపాల్

# వైభవంగా పీర్ల పండగ



పెండ్లిమర్రి, జులై 29, ప్రభాతవార్త:

మండలంలోని పెండ్లిమర్రి, వెల్లటూరు తదితర గ్రామాల్లో శనివారం పీర్ల పండగను వైభవంగా నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భాణాసంచా, మంగళవాయిద్యాలతో పీర్లను ఘనంగా ఊరేగించారు. వెల్లటూరు నుంచి పెట్రోలు బంకు వరకు ఈ ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ పండగ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై సునీల్‌కుమార్ తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఉక్కు కోసం జరిగే ధర్నాను జయప్రదం చేయండి : సీపీఎం



జమ్మలమడుగు, జులై 29,

ప్రభాతవార్త:

కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కడప ఉక్కుపై వైఖరిని ఖండిస్తూ సోమవారం సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కడప కలెక్టరేట్ వద్ద జరిగే మహా ధర్నాకు ప్రజలు తరలిరావాలని సీపీఎం జమ్మలమడుగు కార్యదర్శి వీరణాల శివనారాయణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం ఆయన కరపత్రాలను పట్టణంలోని ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివనారాయణ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందన్నారు. విభజన హామీలలో ప్రధానమైన కడప ఉక్కును విస్మరించి పార్లమెంటులో గడిచిన 9 సంవత్సరాల తరువాత సాధ్యం కాదని చావు కబురు చల్లగా చెప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్రంలోని అధికార ప్రతిపక్ష పార్టీలు పార్లమెంటులో ఎండగట్టాలని లేకుంటే ప్రజలే రాబోవు రోజుల్లో తగిన రీతిలో బుద్ధి చెబుతారన్నారు. సోమవారం కడప కలెక్టరేట్ వద్ద జరిగే మహాదర్నాలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కడప ఉక్కు ఆంధ్రుల హక్కుగా చాటాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు దాసు, కృష్ణారెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మొహరం వేడుకలు




రామాపురం, జూలై 29 ప్రభాతవార్త :

మండలంలోని ముస్లిం పవిత్ర పండగలో ఒకటైన మొహరం పండుగ త్యాగానికి ప్రతీక అని అందులో భాగంగా మొహరం పండుగను శుక్ర శనివారాలలో మండలంలోని గువ్వల చెరువు నీలకంఠ రావు పేట దూదేకులపల్లి .సుద్దమల్ల. కుమ్మరపల్లి దూదేకుల పల్లె రాచపల్లి గంగనేరు చిట్లూరు హసనాపురం గ్రామాలలో ముస్లిం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా కుమ్మరపల్లి గంగనేరు హసనాపురం చిట్లూరు గ్రామాలలో పీర్లను చావిడలలో ఏర్పాటుచేసి పీర్లకు ప్రార్థనలు నిర్వహించారు మతాలకు అతీతంగా ఐక్యతను సక్యేతన ను చాటి చెప్తుందని మత గురువులు పేర్కొంటున్నారు. ఈ పండగ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు స్థానిక ప్రజా ప్రతినిధులు మొహరం శుభాకాంక్షలు తెలియజేశారు.

# వ్యవసాయ బావులు బోర్లు వద్ద వైర్ చోరీ

## పోలీసులకు బాధితులు ఫిర్యాదు



రామాపురం, జూలై 29 ప్రభాతవార్త :

మండలంలోని గోపగుడి పల్లె పంచాయతీ అడపల మాలపల్లికు చెందిన 6 మందికి సంబంధించి వ్యవసాయ బోర్లు. బావులు ఏర్పాటుచేసిన వైర్లను శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసినట్టు శనివారం రామపురం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు. వైరు చోరీకి గురైన వారిలో కడపల రమేష్ బాబు. బోరు వైరు. అడపాల వెంకటరమణ. బోరు వైరు. అడపల సుబ్బరాయుడు. బావిలో మోటర్ వైరు. సుంపిరి సూర్యనారాయణ బావిలో మోటర్ వైరు. సింపిలి చంద్రాయుడు బావిలో మోటర్ వైరు. గంగనపల్లి వెంకటరమణ బావిలో మోటర్ వైర్. చోరీ చేసినట్టు బాధితులు తెలిపారు. వ్యవసాయం సాగు చేస్తున్న సమయంలో వైర్లు చోరీ కావడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని రైతులు కోరారు.

# గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే



కమలాపురం, జులై 29,

ప్రభాతవార్త:

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కమలాపురం పట్టణంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి కోటవీధి, పడమటవీధుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల గురించి సీఎం జగన్‌రెడ్డి అనేక పథకాలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర వైస్‌చైర్మన్లు శ్రీనివాసరెడ్డి, సాదిక్, సీనియర్ నాయకులు ఆర్‌వీఎస్ఆర్ (రాజోలి వీర నారాయణరెడ్డి), కౌన్సిలర్ నిఖిల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లారెడ్డి, కౌన్సిలర్ గంగాధర్‌రెడ్డి, మండల స్థాయి అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# నేడు రామాపురంలో టిడిపి కార్యాలయం ప్రారంభోత్సవం

రామాపురం, జూలై 29 ప్రభాతవార్త :

మండల కేంద్రమైన రామాపురంలో ఆదివారం రామాపురం మండలం, నందు తెలుగుదేశం పార్టీకార్యాలయమును, రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ అర్.రమేష్ కుమార్ రెడ్డి పారంభోత్సవం చేస్తున్నట్లు రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గడికోట భాస్కర్ రెడ్డి తెలిపారు. కావున తెలుగుదేశం పార్టీనాయకులు కార్యకర్తలు, అభిమానులు, రామాపురం మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంకు రావలసిందిగా కోరారు.

# విధి నిర్వహణలో తనదైన ముద్ర వేస్తున్న ఎస్.ఐ. రాజరాజేశ్వర రెడ్డి



ఖాజీపేట, జూలై 29 ప్రభాతవార్త :

జూలై మూడో తారీఖున ఖాజీపేట ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రాజరాజేశ్వర్ రెడ్డి విధి నిర్వహణలో ఎలాంటి ఒత్తిళ్లకు లోనవ్వకుండా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఎక్కడి సమస్యలు అక్కడ పరిష్కరిస్తున్నారు. ప్రధానంగా ఖాజీపేట పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్దీకరణలో భాగంగా స్వయంగా తన సిబ్బందితో కలిసి పట్టణంలో నడుచుకుంటూ తిరుగుతూ ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ముఖ్యంగా అంబేద్కర్ సర్కిల్ నుండి బైపాస్ రోడ్డు వరకు రోడ్డుకిరువైపులా ఉన్న ఆక్రమణలను డోజర్ సహాయంతో తొలగిస్తూ ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చేయడం జరిగింది. అలాగే ట్రాఫిక్ పైన వాహనదారులకు అవగాహన కల్పిస్తూ తగిన సూచనలు సలహాలు చేశారు.

# వంటశాలను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు దంపతులు



ప్రొద్దుటూరు,జూలై 29

ప్రభాతవార్త :

పొద్దుటూరు పట్టణంలో ఈనెల 20న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించిన రాచమల్లు వారి రాజన్న భోజనం కేంద్రంలో మరింత రుచికరమైన భోజనం అందించాలన్న సంకల్పంతో శనివారం ఎమ్మెల్యే రాచమల్లు దంపతులు వంటశాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా స్వయంగా ఎమ్మెల్యే రాచమల్లు సతీమణి రమాదేవి వంటలను రుచి చూస్తూ మరింత రుచికరమైన వంటలను వండేందుకు తగు సూచనలు సలహాలు అందించారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు మీడియాతో మాట్లాడుతూ ప్రతిరోజు సుమారు 2వేల మందికి భోజన సదుపాయం కల్పించడం తమ కుటుంబ సభ్యుల మనసుకు సంతృప్తి కలుగుతుందన్నారు. ప్రజలకు ఇంకా రుచికరమైన వంటలు చేసి అందించాలన్నదే తమ సంకల్పం ఉన్నారు. ఏదో భోజన సదుపాయం కల్పిస్తున్నాం కదా అని అనుకోకుండా తన సతీమణి అభీష్టం మేరకు రుచికరమైన భోజనం అందించడానికి వంటశాలను పర్యవేక్షించి తగు సూచనలు ఇస్తే ప్రజలు మరింత సంతృప్తి కలుగుతారన్న భావన తన సతీమణి రమాదేవికి కలగడంతో వంట శాలను సందర్శించామన్నారు. ప్రజలకు సేవ చేయాలన్న భావన తమ కుటుంబ సభ్యులకు కూడా ఒక వ్యసనంలా మారిపోయిందనడానికి నిదర్శనమన్నారు. స్వయంగా రమాదేవి వంటలను తమ ఇంటిలో మాదిరిగా చేసేందుకు తగు సూచనలు సలహాలు ఇచ్చారన్నారు. ప్రతిరోజు ఒక రకంతో భోజనాలు ఏర్పాటు చేస్తున్నామని ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో రాయలసీమ పోలీసు కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగశేషారెడ్డి కోపరేటివ్ స్టోర్స్ ప్రెసిడెంట్ దగ్గర కళావతి మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్యాగాలకు ప్రతీక మొహరం



ప్రొద్దుటూరు, జూలై 29

ప్రభాతవార్త :

త్యాగాలకు ప్రత్యేకంగా నిలిచిన మొహరం పండుగ సందర్భంగా చివరి రోజున ఊరేగింపుగా వీధులలో పీర్ల మహోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక 25 వ వార్డు మట్టి మసీదు వీధిలో వెలసిన పీర్ల స్వాముల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రొద్దుటూరు ప్రజలు శాంతియుతంగా అష్ట ఐశ్వర్యాలతో జీవనం కొనసాగించాలని భగవంతుని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో ప్రముఖ ఫ్రూట్స్ మర్చంట్ దంతుమీయ అండ్ సన్స్ అధినేత ఖాదర్ వలీ వారి కుటుంబ సభ్యులు మరియు పీర్ల కమిటీ సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీజేపి మహిళా మెర్చా ప్రవాస్ యోజన

## జ్యోతి రమణ



మైదుకూరు, జూలై 29

ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా ప్రవాస్ యోజన కార్యక్రమం శనివారం మైదుకూరు బీజేపీ కార్యాలయం లో జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం, శనివారం రెండు రోజులు కడప జిల్లాకు గెస్ట్ ఇన్చార్జిగా తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి నారాయన్ దాస్ జ్యోతి రమణ పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్వాడి స్కూలు సందర్శించి పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నారా లేదా తెలుసుకొన్నారు. సీనియర్ మహిళ నాయకురాలని సన్మానించడం, ఎస్సీ హాస్టల్ సందర్శించి మౌలిక వసతులు, భోజన వ్యవస్థ గురించి తెలుసుకొని ఏమైనా సమస్యలు ఉంటే హాస్టల్ కెళ్లి పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. కొత్త ఓటర్లను కలిసి నరేంద్ర మోడీ గారి తొమ్మిది సంవత్సరాల పరిపాలన అభివృద్ధి గురించి వివరించి ఓట్లు వేయమని అడగడం జరుగుతుందన్నారు. కొత్త సెల్ఫీ కార్యక్రమం ఉంటుందని గవర్నమెంట్ హాస్పిటల్ ను సందర్శించి డాక్టర్స్‌తో మాట్లాడడం జరుగుతుందన్నారు. దళిత కార్యకర్త ఇంట్లో టిఫిన్ మరియు భోజనం చేయడం ఉంటుందని ఆశా వర్కర్లను కలిసి సమస్యలు తెలుసుకోవడం మిల్లెట్స్ యొక్క లాభాలు మరియు అవి తినటం వల్ల ఆరోగ్యంగా ఉండే విధానం గురించి మహిళా కార్యకర్తలకు వివరించడం జరుగుతుందన్నారు. పురాతన ఆలయాల సందర్శన జిల్లా కార్యవర్గ సభ్యుల సమావేశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాయలసీమ జోనల్ ఇన్చార్జి యస్.సమీరా సయ్యద్, జిల్లా అధ్యక్షురాలు శోభాభాయి, జి.ఎస్ అంబికా, అసెంబ్లీ కన్వీనర్ మాచునూరు సుబ్బరాయుడు, మండల అధ్యక్షులు రామకృష్ణ, సుప్రజ, లావణ్య, సుబ్బు, మల్లేశ్వరి, గంగమ్మ, పోలమ్మ మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేస్తం అభయహస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో సరుకులు వితరణ



మైదుకూరు, జూలై 29

ప్రభాతవార్త :

మైదుకూరు మున్సిపాలిటీ లోని జొసఫ్ పేట కాలనీలో నివాసం ఉంటున్న దివ్యాంగురాలు జి. లక్ష్మీదేవికి నేస్తం అభయ హస్తం సేవా సమస్త వారు 3నెలలకు సరిపడు సరుకులు అందచేశారు. భర్త అనారోగ్యంతో బాధపడుతూ కుటుంబం నడవడం కష్టంగా ఉందని తెలుసుకొన్న నేస్తం-అభయహస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం వారికి మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు, కూరగాయలు మరియు బియ్యము అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంటు శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ రమాదేవి, జనరల్ సెక్రటరీ రఘురామిరెడ్డి(నెట్), సెక్రటరీ జ్యోతి, కోశాధికారి మారెన్న, కార్యవర్గ సభ్యులు రవిశంకర్, సుబ్బారాయుడు, అమీర్ , వెంకటేశ్, స్వర్ణలత,గంగాధర్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు యస్.యల్.ఆర్ వారి ఉచిత మెగా హెల్త్ క్యాంపు

## డాక్టర్ రామ అనిల్ కుమార్ రెడ్డి

ఖాజీపేట, జూలై 29 ప్రభాతవార్త :

ఖాజీపేట మండలంలో కె.సుంకేసుల గ్రామంలో ఏపీఐఐసీ డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి సౌజన్యంతో మైదుకూరుకి చెందిన యస్.యల్.ఆర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 7 గం. ల నుండి సాయంత్రం 3 గం. వరకు ఆంజనేయ స్వామి గుడి వద్ద ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ వ్యవస్థాపకులు డా. మూలె రామ అనీల్ కుమార్ రెడ్డి తెలిపారు. పేదలకోసం పేదల చెంతకే కార్పొరేట్ వైద్యం అందించాలన్న లక్ష్యంతో ప్రతివారం గ్రామాల్లో హెల్త్ క్యాంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు డా. రామ అనీల్ కుమార్ రెడ్డి తెలిపారు . ఏపీఐఐసీ డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డికి మాకు స్వగ్రామం అయిన సుంకేసులలో హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నందుకు ఆనందంగా ఉందని హెల్త్ కాంప్ లో బి.పి , షుగర్, ఈసీజీ , హెచ్.బి.ఏ , కొలెస్ట్రాల్ పరీక్ష , రక్తకణాల పరీక్షల, అలర్జీ పరీక్షలు మరియు సాధారణ చెకప్ చేయబడునని ఆయన తెలిపారు.

# లాడ్జిలలో అసాంఘిక కార్యక్రమాలు జరిగితే కఠిన చర్యలు

## డిఎస్పీ మహబూబ్ బాషా



రాయచోటి, జూలై 29 ప్రభాతవార్త :

రాయచోటి పట్టణంలోని లాడ్జిలలో అసాంఘిక కార్యక్రమాలు జరిగితే కఠిన చర్యలు తప్పవని డిఎస్పి మహబూబ్ బాషా పేర్కొన్నారు. శనివారము డిఎస్పీ కార్యాలయంలో లాడ్జిల యజమానులతో మరియు, మేనేజర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ లాడ్జిలలో రిజిస్టర్లు, సీసీ కెమెరాలు పనిచేయడం లేదన్నారు. ప్రతి ఒక్క లాడ్జి యాజమాన్యం ఖచ్చితంగా సీసీ కెమెరాలు పని చేసే విధంగా ఏర్పాటు చేయాలని లేని పక్షంలో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా లాడ్జికి వచ్చే కస్టమర్లు పూర్తి వివరాలు వారి యొక్క ఐడెంటిటీ ప్రూఫ్ కచ్చితంగా తీసుకోవాలని లాడ్జిల యాజమాన్యంకు సూచించారు. అదేవిధంగా లాడ్జిలకు వచ్చే కస్టమర్ల పేర్లు వివరాలు నమోదు చేసిన రిజిస్టరును జిరాక్స్ చేసి ప్రతిరోజు పోలీస్ స్టేషన్లో అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.


# ఘనంగా ముగిసిన మొహరం




గాలివీడు, జూలై 29 ప్రభాతవార్త :

హిందూ ముస్లిం లు సమైక్యంగా జరుపుకొనే ఏకైక పండుగ మొహరం (పీర్ల పండుగ) శనివారం సాయంత్రం జల్ది కార్యక్రమంతో ఘనంగా ముగిసింది. నెలవంక దర్శనంతో పీర్ల పండగ ఆరంభమై 5వ రోజున పీర్లను పవిత్ర జలాలతో శుభ్రపరిచి పీర్ల చావిడి లో నెల కొల్పుతారు. ఏడవ రోజు మైనార్టీల వీధులలో పీర్లను గ్రామోత్సవం నిర్వహిస్తారు. ఎనిమిదవ రోజు రాత్రి పీర్లను గ్రామమంతా ఊరేగిస్తారు. తొమ్మిదవ రాత్రి అగ్ని గుండం లో భారీ స్థాయి కట్టెలను పేర్చి అల్లా తొక్కుతారు. బొరెడ్డి గారి పల్లె,గుంటికాడపల్లెల పిర్లు పదవ రోజు సాయకాలం పీర్ల ఆలింగనంతో జాతరను సంతరిస్తుంది.

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజాభిషేకాలు





గోపవరం,జులై 29 ప్రభాతవార్త;

మండలంలోని వల్లెరవారిపల్లెకు సమీపంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామికి అధిక శ్రావణ మాసం రెండవ శనివారం ప్రత్యేక పూజాభిషేకాలను నిర్వహించారు.సమీప గ్రామాలనుంచి అదిక శాతం భక్తులు హాజరై లక్ష్మీనరసింహ స్వామిని కన్నుల పండుగగా దర్శించుకొన్నారు.భక్తులకు అందుబాటులో ఉంటూ పూజారి పెంచలయ్య అందించే సేవల పట్లా ప్రజలు ఆనందోత్సాహాలను వ్యక్తంచేస్తోన్నారు.స్వామి కార్యక్రమం వీడియో ద్వారా పలు సుదూర ప్రాంతాలకు ప్రసారం అయింది.పూజా కార్యక్రమాల అనంతరం తీర్ద ప్రసాదాలను పంపిణీ చేసారు.చెన్నంపల్లెకు చెంది గుర్రాల బాలయ్య ధర్మపత్ని సుబ్బలక్షుమ్మ వీరి కుటుంబ సభ్యుల ఆర్ధిక సహకారంతో ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం జరిగింది,గ్రహ దోషాలకు గురైన వారికోసం ప్రత్యేక పూజలను నిర్వహించారు.కార్యక్రమంలో ఆగ్రామ పెద్దలు అదేవిదంగా స్దానికులే కాకుండా స్దానికేతరులు కూడా పాల్గొంన్నారు.ప్రతి వారం నరసింహ స్వామికి నిర్వహించే ఈ ప్రత్యేక పూజల వల్ల ఎంతో మంది భక్తులు ఆద్యాత్మికంగా అభివృద్ద చెందుతున్నారు.

# మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డికి అరుదైన గౌరవం

మదనపల్లె, జులై 29 ప్రభాతవార్త :



మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డికి ఎక్సలెన్సీ ఇండియన్ ఇన్స్యూట్‌ఆఫ్ మేనేజ్‌మెంటు లక్నో వారు ప్రసంశాపత్రాన్ని అందజేశారు. ఎక్సలెన్సీ ఎగ్జిక్యూటీవ్ డిజిటల్ ఫైనాన్స్ ట్రాన్స్‌ర్మేషన్ (బ్యాచ్01)లో అరుదైన గౌరవం దక్కిందంటూ ఆయన శనివారం విలేకర్లకు వెల్లడించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్‌రెడ్డి ఇండియన్ ఇన్స్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంటు లక్నో వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయనకు అరుదైన గౌరవం దక్కడం వల్ల ఆయన అభిమానులు ఆనందోత్సవం వ్యక్తం చేశారు.

# ఉచిత వైద్యశిబిరాల్లో లయన్స్‌క్లబ్‌కు అగ్రస్థానం

లయన్స్‌క్లబ్ అధ్యక్షులు భాస్కరాచారి

మదనపల్లె, జులై 29 ప్రభాతవార్త :



ఉచిత కంటి వెలుగు, ఆరోగ్య శిబిరాల్లో మదనపల్లె లయన్స్ క్లబ్‌కు మొదటిస్థానం వచ్చినట్లు అధ్యక్షులు డాక్టర్ అప్పినిపల్లె భాస్కరాచారి తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఉత్తమ సేవల్లో జిల్లాలో లయన్స్ క్లబ్ మొదటి స్థానం రావడం సంతోషకరంగా ఉందన్నారు. మదనపల్లె అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ఉచిత వైద్యక్యాంపులు నిర్వహించి అనేక మంది జీవితాల్లో వెలుగులు నింపడం వల్లే గుర్తింపు వచ్చిందన్నారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో పశువులకు సైతం వైద్యశిబిరాలు నిర్వహించి పాడి రైతులకు అండగా నిలవడం జరిగిందన్నారు. కంటి శస్త్ర చికిత్సలు కోసం లయన్స్ కంటి ఆసుపత్రికి వచ్చే పేదలకు ఉచితంగా బోజనవసతి కల్పించడం జరిగిందన్నారు. లయన్స్‌క్లబ్ ఆసుపత్రి ఛైర్మెన్ బోడిపాటి భాస్కర్‌నాయుడు, గౌతంరెడ్డి, మహేష్, డాక్టర్ నివేధిత సభ్యుల సహకారంతో లయన్స్‌క్లబ్ అన్నిరంగాల్లోనూ ముందుంజులో ఉందన్నారు.

# సమస్యల్లో జగనన్న కాలనీ లబ్దిదారులు

జనసేన నాయకులు రామాంజనేయులు



మదనపల్లె, జులై 29 ప్రభాతవార్త :

జగనన్న కాలనీలో నూతనంగా ఇండ్లు నిర్మిస్తున్న లబ్దిదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని జనసేన నియోజకవర్గ నాయకులు రామాంజనేయులు తెలిపారు. శనివారం పార్టీ నాయకులతో కలిసి ఆయన రూరల్ మండలంలోని కొండామర్రిపల్లె పంచాయితీలోని జగన్‌కాలనీ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల పడ్డ వర్షాలకు జగన్‌కాలనీ అంతా వర్షపునీరు నిండుకొందని, ఏటువాలుగా ఉన్న ప్రాంతంలో ఇండ్లు ఇవ్వడం, ఇండ్ల నిర్మాణాలకు అనువైన స్థలం ఇవ్వకపోవడం వల్ల లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. చిన్నపాటి వర్షాలకే కాలనీ ఇండ్లు బురదగుంటలుగా మారాయన్నారు. ఇలాంటి ప్రాంతాల్లో పేదలకు ఇండ్లు కేటాయించి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరుజిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత, నాయకులు దారం హరిప్రసాద్, కిరణ్‌కుమార్‌రెడ్డి, రమణారెడ్డి, వినయ్‌కుమార్‌రెడ్డి, రెడ్డిహర్షం, అశ్వన్, స్వాతి, ఆయాజ్ పాల్గొన్నారు.

# రాష్ట్రం అన్ని విధాల అప్పుల్లో కూరుకుపోతోంది

జనసేన రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి



మదనపల్లె, జులై 29 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల అప్పుల్లో కూరుకుపోతోందని జనసేనపార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్ చౌదరి తెలిపారు. శనివారం ఆయన కోళ్ళబైలు గ్రామ పంచాయితీ పరిధిలోని జగనన్న కాలనీలో నిర్మాణదశలో ఉన్న ఇండ్లను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జగనన్న ఇంటికి కేవలం రూ.1.80లక్షలు ఇస్తోందని ఇది కేవలం పునాది నిర్మాణానికే సరిపోతుందన్నారు. ఇళ్ళు పూర్తి చేయాలంటే ఒకొక్క ఇంటికి రూ.10నుంచి 12లక్షల కావాలని దీంతో లబ్దిదారులు అప్పులు చేసి అప్పుల్లో కూరుకుపోతున్నారన్నారు. ఓవైపు ముఖ్యమంత్రి అప్పులు చేస్తుంటే మరో వైపు ప్రజల కూడా అప్పులు చేసి దివాలా తీస్తున్నారన్నారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే బిల్లును పెంచాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కాలనీల్లోసమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. జనసేన పార్టీ అధికారంలోకి రాగానే లబ్దిదారులందరికి న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు జంగాల శివరామ్, అడపా సురేంద్ర, జగదీష్, మోహన్, రెడ్డిశేఖర్‌రెడ్డి, కుమార్, రాజారెడ్డి, రవికుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా మొహరం వేడుకలు



రామసముద్రం, జులై 29 ప్రభాతవార్త :

మండలంలోని దిగువపేట, ఎగువపేట, నడింపల్లె గ్రామాల్లో మొహరం వేడుకలను శనివారం హసేన్, హుసేన్‌లకు ప్రత్యేక సదివింపులు చేశారు. పురాతన కాలంనుంచి ప్రతి ఏడాది మండలంలోని మొహరం వేడుకలు వైభవంగా జరుగుతాయి. మొహరంకు అంకురార్పణ నుంచి మూడురోజులు, ఏడురోజులు, తొమ్మిదిరోజులు వరకు ప్రత్యేకంగా పూజలు నిర్వహిస్తారు. నడింపల్లెలో ప్రత్యేకంగా పూజలు చేసి వివిధ వేషాదారణలో రాత్రిపూట పీర్లను ఊరేగింపు చేశారు. ఈ వేడుకలను చూడడానికి మండలంలోని ప్రజలే కాకుండా కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# మండల ఇన్‌చార్జ్ సర్వేయర్‌గా నాగరాజు

కురబలకోట, జులై 29 ప్రభాతవార్త :

కురబలకోట మండల ఇన్‌చార్జ్ సర్వేయర్‌గా నాగరాజును నియమిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. ఇక్కడ పనిచేస్తున్న సర్వేయర్ భువనేశ్వరిని సస్పెండ్ చేశారు. రామసముద్రం సర్వేయర్ నాగరాజుకు ఇక్కడ అదనపు బాధ్యతలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

# అంగళ్ళులో మొహరం పండగ

కురబలకోట, జులై 29 ప్రభాతవార్త :



మొహరం పండగను పురష్కరించుకొని అంగళ్ళు హైస్కూల్ వద్ద పీర్ల చావిడిలో పీర్లు కొలువుతీరాయి. పీర్లను అలంకరించారు. శనివారం సాయంత్రం దుత్తల పానియం, పాతేహ నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు. ఆదివారం అగ్నిగుండం ప్రవేశ కార్యక్రమం, పీర్ల ఊరేగింపు, జల్ది కార్యక్రమాన్ని నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

# మహిళ ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, జులై 29 ప్రభాతవార్త :

కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది ఓ మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించిన సంఘటన శనివారం నీరుగట్టువారిపల్లెలో జరిగింది. నీరుగట్టువారిపల్లెకు చెందిన రెడ్డమ్మ(50) కూలిపనులు చేసేది కుటుంబ కలహలతో మనస్థాపం చెందిన ఆమె పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం మదనపల్లెలోని జిల్లా ఆసుపత్రికి తరలించారు.

# రైల్వే ట్రాక్ మరమ్మతులు

వాల్మీకిపురం, జూలై 29 ప్రభాతవార్తః

పాకాల-ధర్మవరం రైల్వే లైన్ లోని వాల్మీకిపురం- నిమ్మనపల్లె రోడ్డు వద్ద ఈ నెల 31 నుంచి ఆగస్టు 1వ తేదీలలో నెంబరు 101వ లెవల్ క్రాసింగ్ వద్ద రైల్వే ట్రాక్, రోడ్డు మరమ్మతులు నిర్వహిస్తున్నట్లు కలికిరి రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజినీరు వెంకటేశ్వరరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. రైల్వే ట్రాక్ మరమ్మతులు జరుగుతున్నందున ఈరెండు రోజులు ప్రయాణికులు వాహనదారులు తమకు సహకరించాలని కోరారు. వాహనదారులు ఎవ్వరు వాల్మీకిపురం-నిమ్మనపల్లె రైల్వే గేటు మార్గంలో రావద్దని సూచించారు. ఈమార్గంలో వెళ్లే ప్రయాణికులు, వాహనదారులు ప్రజలు రెండు రోజులు పాటు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా గమ్యాలకు చేరాలని , అన్యదా ప్రజలు వాహనదారులు భావించకుండా రైల్వే శాఖకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా మొహరం వేడుకలు

వాల్మీకిపురం, జూలై 29 ప్రభాతవార్తః



పట్టణంలోని ఇరానీ కాలనీలో శనివారం ఇరానీ ముస్లీంలు ఘనంగా మొహరం పండుగను జరుపుకున్నారు. ఈసందర్భంగా రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ స్థానిక మైనారిటీ నాయకులతో కలిసి ఇరానీ ముస్లీంలు ఏర్పాటుచేసిన ఆలంల వద్ద ఇరానీ ముస్లీంతో కలిసి ప్రత్యేకంగా అసూర ప్రార్థనలు నిర్వహించారు. ఈసందర్భంగా కలీమ్ మాట్లాడుతూ ఇరానీ ముస్లీంలు నల్ల దుస్తులు ధరించి ఇమామ్ వాడాలో 9 రోజులు పాటు కఠినమైన దీక్షలతో ఉపవాసం ఉంటూ నిత్యం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారన్నారు. అనంతరం 10వ రోజు మొహరం పండుగను ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఇరానీ ముస్లీంలు కర్బలా ధార్మిక యుద్ధంలో అమరుల త్యాగాలను స్మరించుకుని కన్నీటి పర్యంతమవుతూ కత్తులు, బ్లేడ్‌లతో ఎదలను బాదుకుంటూ యాహుసేన్, యాహసన్ అంటూ నినాదాలు చేస్తూ ఆలం ల ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన పలువురిని కంటతడి పెట్టి ంచింది. ఈకార్యక్రమంలో ఇరానీ ముస్లీంలు, ఇమామ్ మౌలానా, సయ్యద్ ఖాసీం, అబ్బాస్, ముతవల్లీ, అమీర్‌అలీ, అధ్యాపకులు డాక్టర్ ఆర్ఫాత్ హుస్సేన్, సమీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# సీమ సాగు,తాగునీటి కష్టాలు తీరేది తెదేపాతోనే



వాల్మీకిపురం, జూలై 29 ప్రభాతవార్తః

రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సర్కార్ దిగిపోతేనే వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో సిరులు పండుతాయని తెదేపా రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి వలిగట్ల వెంకటరమణ, తెదేపా మండల అధ్యక్షులుమల్లికార్జునరెడ్డిలు అన్నారు. శనివారం మండలంలోని చింతపర్తిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెదేపా నాయకులతో కలిసి వారు మాట్లాడుతూ గతంలో రాయలసీమలో స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగు, గంగా, గాలేరి, నగిరి, హం ద్రీ-నీవా ప్రాజెక్టులను తీసుకొచ్చారన్నారు. అనంతరం మాజీ సీఎం చంద్రబాబునాయుడు హయాంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి ఐదేళ్ల కాలంలో రూ.66293 కోట్లు నిధులు ఖర్చు పెడితే నాలుగేళ్ల వైకాపా ప్రభుత్వ హయాంలో జగన్‌మోహన్‌రెడ్డి ఖర్చు పెట్టింది కేవలం రూ.22165కోట్లు మా త్రమేనన్నారు. రాయలసీమ ప్రాంత ప్రజలకు సాగు, తాగునీటి కష్టాలు తీర్చేందుకు గత తెదేపా ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యం ఇస్తూ సీమ కష్టాలు తీర్చేందుకు కష్టపడితే ప్రస్తుత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాయలసీమ ప్రాంత ప్రజలపై జగన్‌మోహ న్‌రెడ్డి ఎంత ప్రేమ ఉందో ప్రజలకే తెలుసునన్నారు. గత తెదేపా ప్రభుత్వం గండికోట ప్రాజెక్టు కోసం భూసేకరణ చేసి పులివెందులకు నీళ్లి ఇచ్చిందన్నారు. రాబోవు రోజుల్లో వైకాపా ప్రభుత్వానికి ప్రజలే బుద్దిచెబుతారన్నారు. రాబోవు ఎన్నికల్లో తెదేపా ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టబోతున్నారని, సీమ ప్రాంత రైతులకు సాగు, తాగునీటి కష్టాలు తీరిపోనున్నాయన్నారు. ఈకార్యక్రమంలో మాజీ విండో అధ్యక్షులు ద్వారకనాథరెడ్డి, తెదేపా నాయకులు శేషురెడ్డి, భాస్కర్‌రెడ్డి, చంద్రమౌళి,

# వైభవంగా అభయాంజనేయస్వామి తిరుణాల

కేవీ.పల్లె, జూలై 29 ప్రభాతవార్తః



మండలంలోని వగళ్ల గ్రామపంచాయతీ నారమాకులపల్లె వద్ద వెలసిన శ్రీఅభయాంజనేయస్వామి వారి తిరుణాల శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం స్వామి వారికి అభిషేకం, అర్చనలు జరిపి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపినీ చేశారు. రాత్రి దేవరెద్దులు చాందినీ బండ్లు మెరవణి అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి రెడ్డికాంతమ్మ, రామకొండారెడ్డి, ధర్మకర్త శ్రీనివాసులు, రమణ, మండల యూత్ కన్వీనర్ గజ్జల శీనురెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎన్జీవో మహాసభలను విజయవంతం చేయాలి

పీలేరు, జూలై 29 ప్రభాతవార్తః




తాలూకా యూనిట్ సర్వ సభ్య సమావేశం ఎన్జీఓహోంనందు శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమంలో యూనియన్ అధ్యక్షులు మాట్లాడుతూ ఆగస్టు 21,22వ తేదీలలోవిజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలక్ష జరుగనున్న 21వ రాష్ట్ర ఎన్జీవో మహాసభలను విజయవంతం చేయాలని తాలూకా నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. తాలూకా పరిధిలో ఉన్నటువంటి నాన్‌గెజిటెడ్ ఉద్యోగులు తప్పకుండా హాజరు కావాలని తెలిపారు. ఈసమావేశంలో బీవీ. రాఘవులు, రఘు, ప్రదీప్, రెడ్డెప్ప, రాజశేఖర్, పీలేరు తాలూకా యూనిట్ కార్యవర్గ సభ్యులు హాజరైనారు.

# మల్లయ్యకొండలో తాడిపత్రి జూనియర్ సివిల్ జడ్జీ



తంబళ్లపల్లె, జులై 29, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండల సమీపంలోని మల్లయ్యకొండ మహా శివున్ని శనివారం అనంతపురం జిల్లా తాడిపత్రి జూనియర్ సివిల్ జడ్జీ ముదివేటి చంద్రశేఖర్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. జడ్జీ చంద్రశేఖర్‌రెడ్డి కుటుంబ సభ్యుల పేరుతో ఆలయ అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జునలు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూపదీప నైవేద్యాలు, సహస్ర నామార్చన నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. జడ్జీ సతీమణి చంద్రకళ, కుటుంబ సభ్యులు చిన్న రెడ్డప్పరెడ్డి, సావిత్రమ్మ, భయ్యారెడ్డి, శంకరమ్మ, శివ శంకర్ రెడ్డి, నిర్మలమ్మ, తంబళ్లపల్లె జూనియర్ సివిల్ కోర్టు జూనియర్ అసిస్టెంట్ ఎస్.కె.వలీలు ఉన్నారు. అనంతరం జడ్జీ కుటుంబం తొలుత వెలుగు మల్లమ్మ ఆలయంలో పూజలు అనంతరం కొండ ఆలయ సమీపంలోని గౌరమ్మ గుడి, వీరన్న గెవి, ఎలకతీర్థం, భగీరధిలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కాంగ్రెస్ పార్టీ కన్వీనర్‌గా సోమశేఖర్‌రెడ్డి

కలికిరి, జులై 29, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్‌గా కలికిరికి చెందిన క్రిమినల్ లాయర్ బాలిరెడ్డి సోమశేఖర్‌రెడ్డిని నియమిస్తూ ఏపీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు నియామక పత్రాన్ని పంపారు. శనివారం సోమశేఖర్‌రెడ్డి ఈ విషయాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో తంబళ్లపల్లె నియోజకవర్గ కన్వీనర్‌గా పదవి ఇచ్చిన సందర్భంగా అధిష్ఠానం ఏపీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, రాయలసీమ ఇన్‌ఛార్జి జంగా గౌతమ్, తులసిరెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడానికి కృషి చేస్తానని సోమశేఖర్‌రెడ్డి తెలిపారు.

# పెద్దలను గౌరవించండి

- ఆరోగ్యమాత పుణ్యక్షేత్ర డైరెక్టర్,

కడప వైద్యవిభాగం, జులై 29, ప్రభాతవార్త:

జన్మనిచ్చిన మనకు శిశువుగా ఉన్నప్పటి నుంచి అనేక సేవలను చేసి మనలను పెంచి విద్యా బుద్దులు నేర్పిన మన పెద్దలను గౌరవించుట ఎంతో ఆశీర్వాదకరమని, ఆరోగ్యమాత పుణ్యక్షేత్ర సహాయ డైరెక్టర్ విల్సన్ అన్నారు. గ్రాండ్ పేరెంట్స్ డే (పునీత జ్వాకిం అన్నమ్మల (మరియ తల్లి అమ్మా, నాన్న) మహోత్సవం సందర్భంగా శనివారం ఆరోగ్యమాత పుణ్యక్షేత్రంలో పెద్దలకు పుష్పాలను అందించి వారిని గౌరవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి కోసం ఏ ఒక్క రూపాయి వాడుకోరని, వారు బతికేది వారు సంపాదించేది వారి బిడ్డల కోసమే అన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వారి సర్వస్వాన్ని దారపోసిన తల్లిదండ్రులు, వృద్దాప్యం వచ్చే సరికి శక్తి పాటు సంపాదనను కోల్పోతారు. అలాంటి వారిని ఇంటిలో ఒక గదిలో బంధించడం లేదా వృద్దాశ్రమంలో పెట్టడం సరైంది కాదన్నారు. సర్వేశ్వరుని ఆజ్ఞలలో నాలుగవ ఆజ్ఞగా తల్లిదండ్రులను గౌరవించాలి అన్న విధంగా తల్లిదండ్రులను పెద్దలను, వృద్దులను సొసైటీలో ఉన్న వారందరిని ప్రేమించాలని వారి కోసం ప్రార్థించాలని ఆయన కోరారు.

# మంత్రిని కలిసిన వైస్ ఎంపిపి రమణారెడ్డి

రామసముద్రం, జులై 29 ప్రభాతవార్త :



రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని శనివారం పుంగనూరులో మర్యాదపూర్వకంగా వైఎస్ ఎంపిపి రమణారెడ్డి కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు సమస్యలు, మండల అభివృద్ధిపై చర్చించారు. దీనికి స్పందించిన మంత్రి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈయనతో పాటు మండల కన్వీనర్ భాస్కర్‌గౌడు, సచివాలయ కన్వీనర్ నందరెడ్డి, సర్పంచ్ సుబ్బారెడ్డి, ప్రజాప్రతినిధులు కలిశారు.

# చిట్వేలిలో ఘనంగా మొహరం వేడుకలు

చిట్వేలి, జులై 29 ప్రభాతవార్త



త్యాగాలకు ప్రతీకగా నిలిచే మొహరం పండుగ వేడుకలు చిట్వేలిలో ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈనెల 19న ప్రారంభమైన ఈ వేడుకలు శనివారం పీర్ల వీడ్కోలు ఘనంగా ముగిశాయి. చిట్వేలి, నేతివారిపల్లె, నగిరిపాడు, కస్తూరివారిపల్లెలో నిర్వాహకులు అత్యంత ఘనంగా నిర్వహించారు. వేకువజామున భక్తులు అగ్నిగుండప్రవేశం చేసి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం మేళతాళాల మధ్య పీర్లను గ్రామోత్సవంగా ఏటికి సాగనంపారు. హిందు, ముస్లిం సోదరులు ఐక్యతగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. యువత, పిల్లలు వయోబేదాన్ని మరచి తప్పెటకు కాలుక దింపారు. ఎస్ఐ సుభాష్‌చంద్రబోస్ ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# శ్రీహరికోటకు 19 ప్రత్యేక బస్సులు

పీలేరు, జూలై 29 ప్రభాతవార్తః



స్థానిక డిపో మేనేజరు బండ్లకుమార్ ఆద్వర్యంలో శ్రీ హరికోటలోని రాకెట్ లాంచిం గ్ను వీక్షించేందుకు (ఎ౼ ఎస౼ ఎల౼ వీ-56-డీఎస్-డీఏఆర్ మిషన్ రాకెట్) పీలేరు డిపో నుంచి 19 బస్సులు పీలేరు-9, కందూరు-2, కలికిరి-3, కలకడ-3, కేవీ.పల్లె-1, అంగ ళ్లు-1 బస్సులలో వివిధ స్కూళ్ల విద్యార్తులను

# విద్యార్థులకు ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు



ప్రొద్దుటూరు క్రైం, జులై 29, ప్రభాతవార్త:

ప్రపంచ పులల దినోత్సవం సందర్భంగా శనివారం భాష్యం స్కూలులో పులల రక్షణపై అవగాహన కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ హేమాంజలి పాల్గొన్నారు. ప్రస్తుతం ఎన్ఎస్‌టీఆర్ ఆధ్వర్యంలో 75 పులులు ఉన్నాయని ప్రతి 4 సంవత్సరాలకు ఒక సారి దేశవ్యాప్తంగా పులుల గణన చేపడతామని విద్యార్థులకు సూచించారు. శ్రీరాజీవ్ గాంధీ నేషనల్ పార్కులో సందర్శకులకు పులల సంరక్షణపై అవగాహన కల్పించి, ప్రకృతి సమతుల్య, పులి మనుగడపై చేపట్టిన చర్యలపై సందర్శకులకు వివరించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ రవిచంద్ర, ఎఫ్‌బీవోలు, ఏబీవోలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ఏర్పాటుకై భిక్షాటన చేస్తూ వార్డు మెంబర్ నిరసన

భిక్షాటన చేస్తూ వినూత్న నిరసన తెలిపిన వార్డు మెంబర్ రాజేష్

బ్రహ్మంగారిమఠం, జూలై 29 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని తెలుగు గంగ ప్రాజెక్టు కాలనీ సమీపంలో ఉన్న కొత్త బసవాపురం గ్రామానికి రోడ్డు వేయాలని ఆ గ్రామస్తులు మరియు వార్డు మెంబర్ రాజేష్ భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మా ఊరికి రోడ్డులేక చాలా ఇబ్బంది పడుతున్నామని, విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే ఇబ్బందికరంగా ఉందని, ఇటీవల ఒక గర్భిణీ మహిళ కిందపడి ఆసుపత్రిపాలైందని, వారిని తీసుకువెళ్ళడానికి కూడా అంబులెన్స్ రావాలన్నా కూడా రాలేకపోతుందని, వర్షం వస్తే చాలా మంది జారిపడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని, గతంలో కూడా రోడ్డు వేయాలని రోడ్డు వెంబడి బురదలో పొర్లు దండాలు పెడుతూ నిరసన తెలిపినపుడు అధికారులు, రాజకీయ నాయకులు హామీ ఇచ్చారే గానీ ఇప్పటికీ రోడ్డు వేయాలేదని, ఇప్పటికైనా రోడ్డు వేయాలని ఆయన కోరారు. రాజకీయ నాయకులు ఓట్లు కావాలన్నపుడు మా గ్రామానికి రోడ్డు వేయాలని పలుమార్లు విన్నవించినా మీ దృష్టిలో పెట్టుకోకుండా ఉన్నారంటే ఎంత దౌర్భాగ్య స్థితిలో ఉన్నామో అని ఆయన వాపోయారు. ఈ సారి రోడ్డు వేసి ఓట్లు అడగాలని రాజకీయ నాయకులకు మరొక సారి ఈ నిరసన ద్వారా తెలుపుతున్నామన్నారు.

# పీర్లు బేటీలతో ముగిసిన మోహరం పండుగ



కేవీ.పల్లె ,జూలై 29 ప్రభాతవార్తః

మండలంలో మొహరం పండుగ శనివారం పీర్లు బేటీలు కార్యక్రమంతో ముగిసింది. మండలంలోని గర్నిమిట్ట, లక్ష్మిరెడ్డిగారిపల్లె, గుడ్రెడ్డిగారిపల్లె, వగళ్ల, మారెళ్ల, నూతనకాలువ, తిమ్మాపురం, చీనేపల్లె గోరంట్లపల్లె గ్రామాలలోని మకాన్‌లలో ఈనెల నెలవంక దర్శనంతో పీర్లును దించారు. ఆరోజు నుంచి పది రోజులు పాటు పూజలు జరిపారు. శనివారం అగ్నిగుండం ప్రవేశం చేసి పీర్లను బేటీలు తగిలించి అనంతరం జల్దిలో కలిపి ప్రార్థనలు చేసి ముగించారు.

# రేపే పుల్లంపేట మండల సమావేశం

పుల్లంపేట, జులై 29 ప్రభాతవార్త

పుల్లంపేట మండల సర్వసభ్య సమావేశం రేపు నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి రఘురాం తెలిపారు. ఉదయం 10 గంటలకు మండలంలోని మండల స్థాయి అధికారులందరూ హాజరై పూర్తి వివరాలను తీసుకురావాలన్నారు. మండల పరిషత్ అధ్యక్షులు అనుమతి మేరకు శాఖాపరంగా అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షలు ఉంటాయన్నారు. ముఖ్యంగా స్త్రీశిశు సంక్షేమశాఖలో పౌష్ఠికాహారం తదితర శాఖలపైన ఈ సమీక్ష సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. సర్పంచ్‌లు, ఎంపిటిసిలు హాజరు కావాలని ఆయన కోరారు.

# వైద్యపరీక్షల భవన నిర్మాణానికి కొరముట్ల భూమిపూజ

చిట్వేలి, జులై 29 ప్రభాతవార్త



వైద్య పరీక్షల పరిశోధన భవనానికి చిట్వేలి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణంలో శనివారం ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు భూమి పూజ చేశారు. ప్రజా ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా వివిధ రకాల వ్యాధులను గుర్తించే దిశగా ఈ నిర్మాణాన్ని 50 లక్షల రూపాయలతో చేపట్టినట్లు కొరముట్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎల్వి మోహన్‌రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ చౌడవరం ఉమామహేశ్వర్‌రెడ్డి, ఎంపిపి చంద్ర, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, గుండయ్య తదితరులు పాల్గొన్నారు.

# 31న సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా



పోరుమామిళ్ళ రూరల్, జూలై 29ప్రభాతవార్త:

కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చి గాలికి వదిలేసిన కేంద్ర ప్రభుత్వం బిజెపి ద్రోహాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 31న కలెక్టరేట్ వద్ద జరుగుతున్న ధరా ్నను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఎన్. భైరవప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభజన చట్టాల్లోని హామీలను అమలు పరచడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, అలాగే రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కేంద్రానికి అనుకూలంగా మాట్లాడుతున్నాయి తప్ప విభజన చట్టం హామీలను అమలుపరచండని ప్రశ్నించిన పాపాన పోలేదన్నారు. గత 9 సంవత్సరాలుగా బిజెపినే దేశాన్ని పాలిస్తుంది, ఇప్పటికైనా రాయలసీమలో ఉన్న ఖనిజాల విలువ తెలుసుకొని వాటి కోసం అయినా పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ ధర్నాకు ప్రజలంతా సహకరించి ధర్నాను జయప్రదం చేసి మన మక్కులను, మన హామీలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్ గౌసియా బేగం, సుందరయ్య, కసులూరి రవి, రమణయ్య, బాలగురవయ్య, కంటా శీను, రత్నం, జేమ్స్, ప్రకాష్, మాబు, నజీర తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీకగా పీర్ల పండగ

### - పీర్ల పండుగలో పాల్గొన్న ప్రముఖులు



కడప వైద్యవిభాగం, జులై 29, ప్రభాతవార్త:

కడప నగరంలోని హోమియోపతి కాలేజీ దగ్గర ఏఎస్ఆర్ నగర్‌లో వెలసిన పీర్ల చావిడి మకాన్‌లో పవిత్రమైన మొహరం పండగను పురస్కరించుకొని పీర్ల చావిడి కార్యక్రమాన్ని నిర్వాహకులు ఎస్.మహబూబ్ బాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా పీర్ల చావిడి పండగ నిలుస్తుందన్నారు. గత 20 సంవత్సరాల నుంచి పీర్ల పండగను నిర్వహిస్తున్న మహబూబ్‌బాషాను అభినందించారు. అలాగే భక్తులకు తీర్ధ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, పీర్ల చావిడి కమిటీ సభ్యులు మహబూబ్ బాషా, మస్తాన్‌వలీ, మహ్మద్ ఆరీఫ్, రోహిత్, హిందూ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## రామాపురం క్షేత్రంలో వైభవంగా ఉత్తర ద్వార దర్శనం

కమలాపురం, జులై 29, ప్రభాతవార్త:

అధిక శ్రావణమాస శుక్లపక్ష ఏకాదశి సందర్భంగా కమలాపూర్ మండలం శ్రీరామాపురం మహా పుణ్యక్షేత్రంలోని శ్రీ మహాలక్ష్మీ మోక్ష నారాయణ స్వామి శ్రీ వల్లీ దేవసేన షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఉత్సర ద్వార దర్శనం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు విశేష సంఖ్యలో హాజరై దేవదేవులను దర్శించుకున్నారు. సాయంత్రం ఆరు గంటలకు మహాలక్ష్మీ మోక్ష నారాయణ స్వామి వారిని గరుడ వాహనంపై మాఢవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఆలయ ప్రధాన సేవకులు కాశీభట్ల సత్యసాయినాథ్‌శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు పూజలు నిర్వహించారు. మహా మంగళహారతి కార్యక్రమంతో ఏకాదశి ఉత్సవం ముగిసింది. ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద సేవ ఇతర సదుపాయాలు ఏర్పాటు చేశారు.

## శాంతి భద్రతలు కాపాడటంలో బీజేపీ విఫలం

వేంపల్లె, జూలై 29, ప్రభాతవార్త ః



మణిపూర్‌లో శాంతి భద్రతలు కాపాడటంలో బీజేపీ ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందిందని కాంగ్రెస్ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. అటుకేంద్రంలో, ఇటు మణిపూర్ రాష్ట్రంలో బీజేపీ ఉన్నా కూడా అక్కడ శాంతిభద్రతల సమస్యలు తలెత్తడం దారుణం అన్నారు. మణిపూర్ సమస్య దేశ సమైక్యతకు ,దేశ ప్రతిష్ఠతకు సంబంధించిన అంశం అన్నారు. కేవలం 28లక్షల జనాభా కలిగిన చిన్న రాష్ట్రమైన మణిపూర్‌లో మానవ ఇతిహాసంలోనే అత్యంత అమానుషమైన, అమానవీయమైన మారణ హింసాకాండ నివారంచలేని మోదీ ప్రభుత్వం 140కోట్ల జనాభా కలిగిన దేశాన్ని ఎలా రక్షించగలరన్న అనుమానం ప్రజల్లో కలుగుతోందన్నారు.

## హజరత్ ఇమామే హుసేన్ త్యాగానికి ప్రతీక మొహర్రం పండగ

### - జామియా మసీదు పీఠాధిపతి సయ్యద్ షా సాదిక్ పాషా ఖాద్రి

జమ్మలమడుగు, జులై 29, ప్రభాతవార్త:



ప్రపంచంలో ఇస్లాం మతం విశ్వ విద్యాప్తంగా కాపాడేందుకు ప్రవక్త మహమ్మద్ ప్రవక్త మనవడు మరియు హజరత్ అలీ (ర.అ) కుమారులు హజరత్ ఇమాం హుసేన్ రణరంగంలో (కర్బలా మైదానంలో) కాఫిర్‌లతో పోరాడి ప్రపంచ మానవాళి రక్షణ కోసం పోరాడి ప్రాణ త్యాగం చేశారని హుసేన్ త్యాగాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని జామియా మసీదు పీఠాధిపతి సయ్యద్ షా సాదిక్ పాషా ఖాద్రి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం 4 గంటలకు పట్టణంలోని జామియా మసీదులో మొహరం పండగ విశిష్టత గురించి గొప్ప ప్రసంగం నిర్వహించారు. పీఠాధిపతి మొహరం పండగ విశిష్టత గురించి వివరిస్తూ చేసిన త్యాగాన్ని అనంతరం ప్రత్యేక ఫాతెహా నిర్వహించి జామియా మసీదుకు వచ్చిన భక్తులకు మొహరం పండగ ప్రత్యేకత అనంతరం మొహరం పండగ సందర్భంగా ఉపవాసం ఉన్న భక్తులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి కుటుంబీకులు, గురువులు, ముస్లిం సోదర సోదరీమణులు, చిన్నారులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పూజలు

లక్కిరెడ్డిపల్లె, జులై 29, ప్రభాతవార్త:



రాయచోటి-వేంపల్లె మార్గమధ్యలో మర్రిచెట్టు వద్ద వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శనివారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు నారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో మూలవిరాట్‌కు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూలతో అలంకరించారు. వచ్చిన భక్తులకు నరసింహస్వామి దర్శన భాగ్యాన్ని కల్పించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## బియ్యం కార్డు పొందిన వారికే ప్రభుత్వ సంక్షేమ పథకాలు

వాల్మీకిపురం,జూలై 29ప్రభాతవార్తః



బియ్యం కార్డు పొందిన వారికే ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తిస్తాయని స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు శనివారం పట్టణంలోని బజారు వీధిఒ ఏర్పాటుచేసిన ఓ కార్య క్రమంలో లబ్దిదారులకు మంజూరైన బియ్యం కార్డులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో కొత్తగా 540 బియ్యం కార్డులు మంజూరై లబ్దిదారులకు పంపిణీ చేశామన్నారు. అర్హులైన నిరుపేదలం దరూ బియ్యం కార్డులు పొందాలని సూచించారు. కార్డులుమంజూరైన లబ్దిదారు లందరూ సంబంధిత వాలంటీర్ల సహాయంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. నిరుపేదల సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్రంలో పసలేని ప్రతిపక్ష పార్టీలు అధికారపార్టీ పై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. పట్టణంలో పలు ప్రాంతాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈకార్యక్రమం లో ఆర్‌బీకే ఛైర్మన్ భాస్కర్, రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ కలీమ్, నాయకులు శ్రీధర్ రాయల్, లక్ష్మన్న,

## లారీ-స్కూటర్ ఢీకొని యువకుడు మృతి

### ఇద్దరికీ తీవ్ర గాయాలు

రామాపురం, జులై 29, ప్రభాతవార్త ః



కర్నూలు- చిత్తూరు40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం. బండపల్లి పంచాయతీ. హెచ్ పి పెట్రోల్ బంక్ సమీపంలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో. లారీ స్కూటర్ ను ఢీకొనింది ఈ సంఘటనలో పాత రాయచోటికి చెందిన పిక్కిలి రోహిత్ (20)అనే యువకుడు మృతి చెందాడు. మరో ఇద్దరికి వంశీ. నవీన్. లకు తీవ్ర గాయాలైనట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు. పోలీసుల కథని మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పాత రాయచోటికి చెందిన రోహిత్. గాలివీడుకు చెందిన వంశీ. మదనపల్లెకు చెందిన నవీన్ లు మోటార్ సైకిల్ పై రామాపురం వైపు నుంచి రాయచోటికి వస్తుండగా రిలయన్స్ పెట్రోల్ బంక్ సమీపానికి రాగానే రాయచోటి నుంచి కడపకు వెళుతున్న AP 03 TE 2345 నెంబర్ గల లారీ ఢీకొట్టడంతో పాత రాయచోటికి చెందిన పిక్కిలి రోహిత్ మృతి చెందాడు. మిగిలిన నవీన్. వంశీలకు తీవ్ర గాయాలు సంఘటన స్థలానికి రామాపురం పోలీసులు చేరుకొని గాయపడిన వారిని చికిత్స నిమిత్తం 108లో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన రోహితిని శవ పరీక్ష కై రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సంఘటన తెలిసిన వెంటనే తిరుమల. తిరుపతి దేవస్థానం మాజీ పాలకమండలి సభ్యులు టిడిపి సీనియర్ నాయకులు సుగవాస ప్రసాద్ బాబు హుటాహుటిన రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతి చెందిన రోహిత్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. సిఐ వరప్రసాద్ ఎస్ఐ కొండారెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు.

## భూకబ్జాలు చేస్తే సహించం

### - టిడిపి నేతలు

అట్లూరు, జులై 29 ప్రభాతవార్త :



మండలంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల ప్రక్కన సర్వే నెంబర్ 943, 944 లోని పొలాన్ని శుక్రవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు జేసీబితో భూమిని చదును చేస్తుండగా స్థానికులు తహసీల్దారు శ్రీవాణికి సమాచారం అందజేయడంతో గ్రామ సేవకులను పంపి నిలుపుదల చేశారు. శనివారం అట్లూరు టిడిపి నాయకులు ఆ స్థలాన్ని పరిశీలించి విలేకరులతో మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఈ స్థలాన్ని గ్రామ పార్కు, మార్కెట్, ఇతర ప్రజా ప్రయోజనాల కోసం కేటాయించిందని, కానీ ఈ స్థలాన్ని కొందరు బినామీ పేర్లతో ఆక్రమించాలని చూస్తున్నారని, ఈ స్థలం కబ్జాకు గురైతే సహించేది లేదని, ఈ స్థలాన్ని కబ్జా కాకుండా చూడాల్సిన బాధ్యతతో రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు నరసారెడ్డి, రుషికేశవ, గంగిరెడ్డి, మస్తానయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆర్మీ ఎంపికకు శిక్షణ

బద్వేలు, జూలై 29 ప్రభాతవార్త :



విద్యార్థులకు అగ్నివీర్ రిక్రూట్‌మెంట్, ఎయిర్ వింగ్, డిఫెన్స్‌లో ఉద్యోగ అవకాశాలకు దరఖాస్తు చేసుకునే విధానం, ఎంపిక ప్రక్రియపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రాచపూడి నాగభూషణం డిగ్రీ మరియు పీజీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్‌సిసి విభాగానికి చెందిన విద్యార్థులకు నాగభూషణం ఫంక్షన్ హాల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సికింద్రాబాద్ ఎయిర్ మెన్ సెలక్షన్ సెంటర్ నాన్ కమీషన్ అధికారి రాజేష్, అరుణ్‌గో స్వామి, సునీల్ దాస్‌లు హాజరై విద్యార్థులకు ఆర్మీ విభాగంలో ఉద్యోగ అవకాశాలు ఎలా పొందాలనే అంశంపై శిక్షణ ఇచ్చారు. అగ్నివీర్ వాయు ఉద్యోగాలకు ఈ నెల 27 నుండి ఆగష్టు 17 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఇంటర్, సైన్స్ విద్యార్థులు, డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులు వీటికి అర్హులు అన్నారు. కళాశాల ఏవో సాయికృష్ణ మాట్లాడుతూ ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ కళాశాలలో ఎన్‌సిసిలో త్రివిధ దళాలు కలవని, ఎన్‌సిసి విభాగంలో విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు పొందడంతో పాటు దేశభక్తి భావాలు పొందవచ్చని, సమాజంలో భాగస్వామ్యం కావడమే ఈ సంస్థ ధ్యేయం అన్నారు. అనంతరం కళాశాలలో అతిథులను యాజమాన్యం సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యనారాయణ, అనంతపురం ఎన్‌సిసి సూపరింటెండెంట్ ప్రసాద్, ఎయిర్ వింగ్ అధికారి రాజేష్, ప్రిన్సిపాల్ చలపతి, కళాశాల ఆర్మీ ఏఎన్‌వో బాల ఓబులేసు, అధ్యాపక బృంధం ప్రసాద్, సునీల్, శ్రీజా, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పుల్లంపేటను కరుణించని వరుణుడు

పుల్లంపేట, జులై 29 ప్రభాతవార్త

రెండు తెలుగు రాష్ట్రాల్లోను పుల్లంపేట మండల చుట్టుపక్కల మండలాల్లోను వరుణుడు విజృంభించి విపరీతమైన వర్షాలు కురిసినా పుల్లంపేట మండలంపై వరుణుడు కనికరం చూపడంలేదు. కనీసం ఈ మండలంలో దుక్కులు దున్నుకో వడానికి కూడా వర్షం పూర్తిస్థాయిలో పడలేదంటే ఎంతమాత్రం వరుణుడు మండలంపై కరుణించాడో అట్టే అర్థం చేసుకోవచ్చు. చుట్టుపక్కల మండలాల్లో మంచి వర్షం కురిసినా ఈ మండలంలో పూర్తిగా అర్ధఅడుగు కూడా భూమి నానకపోవడంతో ఇక్కడ విశేషం. అన్ని ప్రాంతాల్లోను కొట్టుకుపోతుంటే పుల్లం పేట మండలంలో మాత్రం రైతన్న ఆకాశం వైపు చూస్తు వరుణిడి కరుణ కోసం ఎగజూస్తున్నాడు. జూన్, జులై మాసాల్లో సమృద్ధిగా వర్షాలు పడితే అరటి పిల కలను నాటుకోవడానికి అనుకూలంగా ఉంటుంది. అటువంటిది మండలంలో ఇప్పటివరకు బోరుబావుల కిందనే ఈ పంటను రైతన్న సాగు చేశాడు. కనీసం నూరు శాతంలో 50 శాతం కూడా ఇప్పటికి అరటిసాగు ప్రారంభం కాలేదనేది వాస్తవం. ఈ పరిస్థితుల్లో వర్షం పడకపోతే అరటి పిలకలు నూరు శాతం పంట వేయడం మండలంలో కొంత కష్టంగానే ఉంటుందని రైతన్నలు వాపోతున్నారు. మండలంపై వరుణుడు కరుణించి పుల్లంగేరు సాగి భూగర్భజలాలు పెరిగి పంటలకు అనుకూలంగా ఉంటూ బోరుబావుల్లో సమృద్ధిగా నీరు వస్తుందో రాదోనని అనుమానంతో రైతన్న ఎదురు చూస్తున్నాడు.

## ఘనంగా మొహరం వేడుకలు



దువ్వూరు, జులై 29, ప్రభాతవార్త:

మండల పరిధిలోని దువ్వూరు, ఎర్రబల్లె, కానగూడూరు గ్రామాల్లో శనివారం మొహరం వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మొహరం పండగ పీర్లను పూలతో అలంకరించి ఊరేగించారు. మూడు గ్రామాల్లో ముస్లిం సోదరులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ గ్రామాల్లో ఎస్సై శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసుశాఖ బందోబస్తు నిర్వహించారు.

## పులుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



కాశినాయన, జూలై 29 ప్రభాతవార్త :

ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా కడప డిఎఫ్ఓ సందీప్ రెడ్డి ఆదేశాల మేరకు పోరుమామిళ్ళ రేంజ్ పరిధిలో ఉన్న కాశినాయన మండలం వరికుంట్ల గ్రామంలో జరిగిన పులుల అవగాహన కార్యక్రమంలో సర్పంచ్ నాగమ్మ అధ్యక్షులుగా సభకు పోరుమామిళ్ళ ఫారెస్ట్ రేంజ్ అధికారి వెంకటరమణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి బీట్ చుట్టు ప్రక్కల నల్లమల అడవులలో పెద్ద పులులు సంచరిస్తున్నాయని, అడవికి దగ్గరగా ఉన్న గ్రామాల ప్రజలు అధికారుల అనుమతి లేకుండా ఫారెస్ట్‌లోకి వెళ్ళరాదని, వణ్య ప్రాణులను సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ప్రతి ఒక్కరూ వాటిని కాపాడాలని కోరారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 1972 సంవత్సరంలో వన్యప్రాణి సంరక్షణ చట్టం చేశారని, ఆ చట్టం ప్రకారం వన్యప్రాణులను వేటాడిన, చంపినా జైలు జీవితం గడపాలని, జింకను వెంటాడిన కేసులో ప్రముఖ వ్యక్తి సల్మాన్‌ఖాన్ జైలు జీవితం గడిపారని చట్టానికి ఎవరూ అతీతులుకారని తెలిపారు. రేంజ్ అధికారి పిలుపు మేరకు గ్రామ ప్రజలు సభ సాక్షిగా అడవిని, వన్యప్రాణులను కాపాడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పెద్ద రామయ్య, ఫారెస్ట్ సెక్షన్ అధికారులు కృష్ణ, రమణయ్య, బీట్ అధికారులు దస్తగిరి, బ్రహ్మయ్య, మల్లికార్జున, కిషోర్, వెంకటేష్, రామాంజనేయులు, కృష్ణయ్య, రత్నసుభాషిణి, భారతి మరియు డాగ్ స్క్వాడ్ హాసన్ బాష, గురయ్య, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## తెదేపా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట



లక్కిరెడ్డిపల్లె, జులై 29, ప్రభాతవార్త:

తెలుగుదేశం ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేసి ఆర్థికంగా మహిళలు అభివృద్ధి చేశారని రాయచోటి నియోజకవర్గం టీడీపీ మహిళా అధ్యక్షురాలు కోడి నాగవేణి పేర్కొన్నారు. శనివారం మండలంలోని మద్దిరేవుల, చౌటపల్లె పంచాయతీలలో ఇంటి ఇంటికి తిరిగి చంద్రబాబునాయుడు మహిళలకు ప్రవేశపెట్టిన పథకాల గురించి మహిళలకు వివరించారు. మద్దిరేవుల, చౌటపల్లె పంచాయతీలలో వంకగడ్డ, రాచపల్లె, ఈడిగపల్లె, అప్పలరాజుగారిపల్లె హరిజనవాడలు, మర్రిరెడ్డి, దండేవాండ్లపల్లెలో ఇంటింటికి తిరిగి మహానాడులో చంద్రబాబునాయుడు మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన పథకాలు మహాశక్తి పేరిట నాలుగు పథకాలను మహిళల కోసం ప్రకటించారని ఆడబిడ్డ నిధి కింద 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయసు గల మహిళలకు ప్రతి నెలా రూ.1500 చొప్పున ఐదు సంవత్సరాలలో రూ.90 వేలు ఆడబిడ్డలకు ఖాతాలకు చంద్రబాబు వేస్తారని అదే విధంగా సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తారని ఇంటింట మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గుడి నాగవేణి, చంద్రకళ, సిద్దక స్వాతి, షేక్ రుబినా, ముద్దలూరు నారాయణమ్మ, సునీతమ్మ, రాజలక్ష్మి, శాంతమ్మ, రెడ్డిరాణి, మద్దిరేవుల సర్పంచ్ చంద్రమ్మ, నాగవేణి, శైలజ, మహేశ్వరి, ఆదిమూలం రేణుక, ఆదిమూలం పూజ, ఆదిమూలం నాగరత్నమ్మ, ప్రభావతి, పద్మావతి, రేణుక, ఈశ్వరమ్మ, లక్ష్మమ్మ, కత్తి నాగ లక్ష్మమ్మ, దేవి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికునికి తీవ్రగాయాలు

మదనపల్లెక్రైం, జులై 29 ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో చేనేత కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. పట్టణంలోని అమ్మచెరువుమిట్టకు చెందిన నరసింహులు చేనేత కార్మికునిగా పనిచేస్తూ సొంత పనులపై ద్విచక్రవాహనంలో మదనపల్లెకు వస్తుండగా వెనుకవైపునుంచి ఆటో ఢీ కొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. మదనపల్లె జిల్లా ఆసుపత్రికి చికిత్సల నిమిత్తం తరలించారు.

## ఘనంగా మొహరం వేడుకలు

రైల్వేకోడూరు రూరల్, జులై 29 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలోని పీర్లపండుగ మహోత్సవాన్ని రెడ్డివారిపల్లె, బుడుగుంటపల్లె గ్రామస్థులు ఘనంగా మొహరం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డివారిపల్లె గ్రామం నుండి కె.బుడుగుంటపల్లె గ్రామం నుండి పీర్లపండుగ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా రెడ్డివారిపల్లె నుండి, కె.బుడుగుంటపల్లె నుండి గ్రామస్థులు పీర్లను ఊరేగిస్తూ టోల్‌గేటు వద్దకు వచ్చి ఘనంగా పీర్ల ఊరేగింపును నిర్వహించారు. దాదాపు వందలాది మంది ఈ కార్యక్రమంలో పీర్లపండుగ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించగా రాఘవరాజపురం ప్రధాన రహదారి వద్ద ఏర్పాటు చేసిన అగ్నిగుండం తొక్కడంలో యువకులు, వృద్ధులు కులమతాలకతీతంగా గుండం తొక్కడం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది.

## రిటైర్డ్ ఫారెస్ట్ అధికారి వెంకటసుబ్బారెడ్డి మృతి

బద్వేలు అర్బన్, జూలై 29 ప్రభాతవార్త :



బద్వేలు మండల పరిధిలోని బోవిళ్ళవారిపల్లెలో నివాసం ఉండ రిటైర్ట్ ఫారెస్ట్ అధికారి ఎద్దుల వెంకటసుబ్బారెడ్డి (76) శనివారం మధ్యాహ్నం మృతిచెందారు. వివరాలలోకి వెళితే... రిటైర్ట్ ఫారెస్ట్ అధికారి ఎద్దుల వెంకటసుబ్బారెడ్డి ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లో కడప జిల్లాలోని నాగసానిపల్లె, ఖాజీపేట, కలసపాడు, వరికుంట్ల, బాలాయపల్లెతో పాటు పలు ముఖ్యమైన ప్రాంతాలలో ఫారెస్ట్ అధికారిగా విధులు నిర్వహించి పలువురి ఆదరాభిమానాలు పొందారు. తన తోటి సిబ్బందితో పలువురు ప్రజలతో ప్రేమ, ఆప్యాయతగా తన విధి నిర్వహణలో ఎక్కడ కూడా ఎటువంటి మచ్చ లేకుండా తన పదవీ కాలంలో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందారు. పదవీ విరమణ అనంతరం వారి కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా ఉంటూ ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం రెండు పూటలా వాకింగ్, వ్యాయామం చేస్తూ ఆరోగ్యంగా ఉన్న వెంకటసుబ్బారెడ్డి ఒక్కసారిగా అనారోగ్యానికి గురై మృత్యువాత పడటంతో వారి కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడు వెంకటసుబ్బారెడ్డికి భార్యతో పాటు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కలరు. ఒక కుమారుడు ప్రసాద్‌రెడ్డి పంచాయతీరాజ్ సెక్రటరీ కాగా, మరో కుమారుడు డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాస రెడ్డి పలువురికి పరిచయస్థులు కావడం పట్ల ఫారెస్ట్ రిటైర్డ్ అధికారి వెంకటసుబ్బారెడ్డి మృతిచెందిన సమాచారం తెలుసుకున్న మున్సిపల్ ఛైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, అడా ఛైర్మన్ గురుమోహన్, బోవిళ్ళవారిపల్లెకు చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ సానపురెడ్డి రాధాకృష్ణా రెడ్డి, రామగోపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు గోపాలస్వామి, సాయికృష్ణ, బార్ అసోషియేషన్ అధ్యక్షులు పి.వి.ఎన్.ప్రసాద్, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, వైసీపీ సీనియర్ నాయకులు వంకెల పోలిరెడ్డి, గానుగపెంట రమేష్ బాబు, బిజ్జం రమణ, మున్సిపల్ కన్వీనర్ యద్దారెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్యతో పాటు పలువురు నాయకులు, వివిధ శాఖల అధికారులు పలువురు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం పలువురు నాయకులు, అధికారులు మాట్లాడుతూ రిటైర్డ్ ఫారెస్ట్ అధికారి వెంకటసుబ్బారెడ్డి మంచితనానికి మారుపేరుగా ఉంటూ విధి నిర్వహణలో ఎక్కడ కూడా ఎటువంటి మచ్చ లేకుండా తన పదవీ విరమణ చేపట్టడం జరిగిందని, వారి ఆకస్మిక మృతి చాలా బాధాకరమని, వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారు ఆకాంక్షించారు. నేడు ఉదయం 9 గంటలకు బోవిళ్ళవారిపల్లెలోని వారి స్వగృహం వద్ద అంత్యక్రియలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాస రెడ్డి తెలిపారు.

## త్వరలోనే పెండింగ్‌లో ఉన్న గ్రామ సచివాలయ నిర్మాణాలు పూర్తి

రైల్వేకోడూరు రూరల్, జులై 29 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలంలోని మామిడికాయల మండీ, మాధవరంపోడు గ్రామాల్లో నిర్మితమవుతున్న సచివాలయ నిర్మాణం, రైతుభరోసా కేంద్రాలను రైల్వేకోడూరు ఉప మండలాధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సచివాలయం, ఆర్‌బికె తదితర నిర్మాణాలను వేగవంతంగా నిర్మాణాలను పూర్తి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని వారు అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు గాంధీజి మార్గాన్ని ఏర్పాటు చేసేందుకు నిరంతరం శ్రమిస్తున్నారని, కొంతమంది పెయిడ్ ఆర్టిస్టులు ఏస్తున్న హావభావ ప్రకటనలను ప్రజలు నమ్మరని ఆయన అన్నారు. అభివృద్ధి అనేది ఉత్తిత్తి మాటలతో కాకుండా కల్లిబొల్లి మాటలతో ప్రకటనలు చేయడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. ప్రజాసేవ చేయడంలో నిష్టగా పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని, బాబు మాటలు మానుకోవాలని ఆయన ఒక ప్రశ్నకు సమాధానం వెల్లడి చేశారు. ఈ కార్యక్రమంలో ఓబుల్‌రెడ్డి, మల్లు క్రిష్ణారెడ్డి, రమణారెడ్డి, రాజారెడ్డి, బిసి విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నాయకులు బత్తల సుబ్రమణ్యం, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు నాయిని హరిక్రిష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజులు పాల్గొన్నారు.

## సౌమ్యనాథస్వామిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

నందలూరు, జులై 29 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా నందలూరులో ప్రసిద్ధిగాంచిన శ్రీ సౌందర్యవల్లి సమేత శ్రీసౌమ్యనాథస్వామి వారి దేవస్థానంకు రాష్ట్ర హైకోర్టు జడ్జి వి.గో పాలకృష్ణారావు కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. నందలూరు జూనియర్ సివిల్‌జడ్జి కె.లత ఆధ్వర్యంలో ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత గురించి వివరించి, ఆలయ మర్యాదలతో శాలువా, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో నందలూరు ఎస్ఐ అబ్దుల్ జహీర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి.నరసింహులు, అడ్వకేట్లు, పోలీసులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## చిట్వేలి మానవతాశాఖ సేవలు హర్షణీయం



చిట్వేలి, జులై 29 ప్రభాతవార్త

ఆపదలో ఉన్నవారికి సహాయం అందించాలన్న లక్ష్యంతో మానవతా శాఖ ఏర్పాటు అయ్యిందని చిట్వేలి శాఖ కార్యక్రమాలు హర్షణీయమని ఉమ్మడి కడపజిల్లా మానవతా సంస్థ కోశాధికారి జి.రెడ్డన్న పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక సాయివికాస్ పాఠశాలలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చిట్వేలిశాఖ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా కరీంబాయి, సాయిరాం, కార్యదర్శిగా కుంభగిరి మునిరావు, సంయుక్త కార్యదర్శిగా సుబ్రమణ్యంరెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం జిల్లా కోశాధికారి రెడ్డన్న మాట్లాడుతూ ఉమ్మడి కడపజిల్లా సేవా కార్యక్రమంలో చిట్వేలిశాఖ అందించే సేవా కార్యక్రమాలు హర్షణీయమని కొనియాడారు. సంస్థ సభ్యులకు పలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడ్వైజర్ బోర్డు సభ్యులు తిరుమల విశ్వనాథం, రంగారెడ్డి, శ్రీనివాసులు, రెడ్డయ్య,సుబ్బరాజు, భాస్కర్,సుబ్రమణ్యం, స్వామి పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



పోరుమామిళ్ళ రూరల్, జూలై 29ప్రభాతవార్త:

కడప జిల్లా కాశినాయన మండలం సావిశెట్టిపల్లె గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు మురుకుడి సుబ్బారెడ్డి అనారోగ్యంతో తిరుపతి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కిడ్నీ ఆపరేషన్ ముగించుకుని ఇంటికి రావడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, సుబ్బారెడ్డి స్వగృహంలో ఆయనను పరామర్శించారు. అధైర్యపడవద్దని, ఈ సమయంలో ధైర్యంగా ఉండాలని ఆయనకు సూచించారు. అదే విధంగా సిద్ధాయిపల్లె గ్రామానికి చెందిన కస్తూరి సునీల్ భార్య పద్మజ (34) గుండెపోటుతో మరణించడం జరిగింది. ఆమె భౌతిక దేహాన్ని మాజీ విజయమ్మ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు కె.వి. సుబ్బారెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు బంగారు గురివి రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రోహిత్‌రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, విజయకుమార్ రెడ్డి, యేసయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రశ్నాపత్రంలో ప్రతిపదార్థం కంఠస్త పద్యం ఉండాలి

పోరుమామిళ్ళ, జూలై 29 ప్రభాతవార్త :

ఆంధ్ర రాష్ట్రంలో 10వ తరగతి తెలుగు ప్రశ్నాపత్రంలో ప్రతిపదార్థం, కంఠస్త పద్యాలు ఉండాలని తెలుగు అధ్యాపకులు కోరారు. ప్రస్తుతం తెలుగు ప్రశ్నాపత్రంలో వాటిని తొలగించడం తెలుగు భాషా వికాసానికి విఘాతం అని పలువురు పేర్కొన్నారు. మహోత్కృష్టమైన తెలుగు సాహిత్యానికి జీవనాడి పద్యం. సాక్షాత్తు సరస్వతీదేవి పుత్రులు సంభావింపబడిన మన విద్యా విఖ్యాత మహా కవులందరూ తమ అత్యద్భుత సృజనను ప్రకటించడానికి ఉదాత్త భావన వ్యక్తీకరించడానికి ఎంచుకున్న సాహిత్య రూపం పద్యం. పద్యం కంఠస్త పద్యం లేకపోతే తెలుగు భాషకే వెన్నె పోతుందని, అలాంటి పద్యాన్ని వదులుకోవడం అంటే గొప్ప సాహిత్యాన్ని కాలదన్నుకోవడం, కొండంత జ్ఞానాన్ని తిరస్కరించడం వంటిదన్నారు. అమూల్య అతుల్య పద్య అభ్యసనను ప్రతిపదార్థం కంఠస్త పద్యం వలన విద్యార్థులకు పద్యం యొక్క స్వరూపము, నిర్మాణము మీద కాసింతైన అవగాహన కలుగుతుంది. విద్యార్థులకు అవి కలగాలంటే ఆ పద్యాలు ఉండాలని, అవి లేకపోతే చందస్సు, అలంకారం అంటే ఏమిటో రవ్వంత అయినా అర్థం కాకుండా పోతుందని, ఇప్పటికైనా వాటిని తొలగించకుండా ఉండాలని ప్రభుత్వానికి పలువురు ఉపాధ్యాయులు విన్నవించుకుంటున్నారు. తదనంతర కాలంలో విద్యార్థి స్వీయ అభ్యసనానికి ఇది ఎంతో కొంత దోహదపడుతుందని, ఇప్పటికే ఆంగ్ల భాష మాధ్యమం వల్ల బృహత్తర తెలుగు భాషా వికాసానికి భంగం వాటిల్లుతుందని, ఈ ప్రతిపదార్థం, కంఠస్త పద్యాల తొలగింపు గొడ్డలి పెట్టులా అవుతుందన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో పుట్టిన విద్యార్థినీ, విద్యార్థులు ఎవరూ తెలుగు పద్యాన్ని పఠించరు, అవగతం చేసుకోవడానికి ప్రయత్నించరని, కావున మేధావులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు సంబంధిత అధికారులతో చర్చించి ప్రశ్నాపత్రంలో ప్రతిపదార్థం, కంఠస్త పద్యాలు తిరిగి చేర్చేందుకు తగిన చర్యలు తీసుకొని మన తల్లి భాష తెలుగును కాపాడాలని పలువురు కోరుతున్నారు.